నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం మే 02, 2024 www.navatelangana.com

కృష్ణవేణి విద్యార్థులను సన్మానించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని సాగర్ రోడ్ ల ఉన్న శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలకు చెందిన ఎస్. వైష్ణవి, ఎల్. గీత చౌదరి, ఎండి. ఫర్హాన్ హైదర్ అనే ముగ్గురు విద్యార్థులు 10/10 జీపి సాధించి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపిపి కార్యాలయం నందు విద్యార్థులను ఎంపీపీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు విద్యార్థులకు శాలువాగప్పి విద్యలను అభినందించారు. వీరి వెంట పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పిఆర్‌లో వందశాతం ఫలితాలు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రం లో ఉన్న ఎస్పిఆర్ పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధించారు.. పాఠశాల విద్యార్థిని సిహెచ్ అనుష 10 జీపీఎ సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మొత్తం 10వ తరగతి విద్యార్థులు 63 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు ఐ 63 మంది పాసై 100శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందించి సన్మానించినట్లు చెప్పారు.



హక్కుల కోసం కార్మికులు కదం తొక్కాలి

- మోసగాళ్లను ఓడించి బుద్ధి చెప్పాలి
- మిర్యాలగూడలో ఘనంగా మేడే వేడుకలు
- కదిలిన కార్మిక లోకం... భారీ ర్యాలీ
- సభలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికులను నిర్వీరం చేసే చట్టాలు రద్దు చేసేంతవరకు కార్మికులు బలమైన పోరాటాలు చేయాలని అఖిల భారత రైతు సంఘం జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా రంగంలో పనిచేసే వేలాది మంది కార్మికులు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 18 గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు ఆనాడు కార్మికులు ఐక్యంగా ఉండి ప్రాణ త్యాగాలు చేసి పోరాటాల ద్వారా ఎనిమిది గంటల పని విధానాన్ని తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కానీ మోడీ ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు కార్మిక చట్టంలో మార్పు తీసుకొస్తున్నారని దానిని కార్మికులు వ్యతిరేకించి బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 8 గంటల పని విధానానికి బదులు 12 గంటలు పని విధానం అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా తూట్లు పొడిచే విధంగా చట్టాలలో మార్పు తీసుకొస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు కార్మికులు భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టాలని కోరారు. రైతు ఉద్యమాలతోనే రైతు వ్యవసాయ చట్టాలు వెనక్కి పోయాయని అదేవిధంగా కార్మికులు పోరాట బాట పట్టాలని కోరారు. పేదవాడి పై ధరల భారం మోపి జీవనం కష్టంగా మార్చిన మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని మతం పేరిట ప్రజల్లో సెంటిమెంట్తో ఓట్లు రాబట్టేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అలాంటి మోసగాళ్లను ఓడించాలన్నారు. కార్మిక చట్టాలు పక్కన విధంగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందే వరకు ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, భావండ్ల పాండు, పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలే బోయిన వరలక్ష్మి, ఎండి అంజద్, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, పిలుట్ల సైదులు, ఊర్మిళ, రొంది శ్రీను, గుణగంటి రామచంద్ర లింగమయ్య, నంద్యాల వేణుదర్ రెడ్డి, కోడి రెక్క మల్లయ్య, బి ఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్

కార్మిక వర్గ రాజ్యస్థాపనే సీఐటీయూ లక్ష్యం

- మే డే బైక్ ర్యాలీలో సీఐటీయూ నాయకులు

నల్లగొండ టౌన్ : దోపిడి రహిత కార్మిక వర్గ రాజ్య స్థాపన సీఐటీయూ లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ,జిల్లా సీనియర్ నాయకులు సయ్యద్ హాశం,జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా పట్టణంలో హమాలీ ,భవన నిర్మాణం , పవర్లూమ్ ,ఆటో, మోటార్ ట్రాన్స్‌పోర్ట్, మున్సిపల్, టైలరింగ్, మిషన్ భగీరథ ,సామిల్, కార్పెంటర్స్, సెంట్రింగ్, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎలక్ట్రిసిటీ స్టోర్, ఎఫ్ సి ఐ, బేవరేజెస్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ,పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి తదితర యూనియన్ కార్యాలయాలు పని ప్రదేశాల్లో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి మిర్యాలగూడ రోడ్, ప్రకాశం బజార్, మైసయ్య సర్కిల్ ,పెదగడియారం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం జరుగుతున్న పోరాటం పై యాజమాన్యాల దాడికి బలైన అమరుల రక్తంలో నుండి పుట్టిన ఎర్రజెండా అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కులు సాధించినదన్నారు. కార్మికుల శ్రమశక్తి ద్వారా సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు శక్తులకు తాకట్టు పెడుతున్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సాగర్ల యాదయ్య, చలివోజు సైదాచారి, పల్లె నగేష్, మారయ్య, కత్తుల యాదయ్య,బుర్ర లింగస్వామి, చల్లా యాదయ్య,లొడంగి ఉపేందర్, గంజి నాగరాజు, బుచ్చి రాములు, దొమ్మాటి సైదులు, ధీరావత్ హనుమంతు నాయక్, అంజయ్య, సాగర్ల మల్లయ్య, బచ్చలకూరి గురువయ్య, పాక మల్లయ్య, ఉంగరాల సైదులు,రాపర్తి లక్ష్మీనారాయణ, రావుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో...డాక్టర్స్ కాలనీ నటరాజ్ టాకీస్ రోడ్డు 43 వ వార్డులో సీపీఐ(ఎం) నాయకులు కుంభం కృష్ణారెడ్డి ఎర్ర జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కార్తీక్, కత్తుల ముత్తయ్య, పుల్లయ్య విష్ణుమూర్తి, వెంకన్న, నరసింహ, వెంకటేశ్వర్లు, శివమ్మ, కుంభం లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయంపైజెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్య దర్శి ఎండీ సలీం, నాయకులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, మారగొని నగేష్, తదితరులుపాల్గొన్నారు.



నల్లగొండటౌన్

నవతెలంగాణ కార్యాలయంలో....

మేడే ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని నవతెలంగాణ రీజియన్ కార్యాలయంలో మేనేజర్ పుప్పాల మట్టయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డెస్కిన్ చార్జి మేకల వరుణ, సిబ్బంది పుప్పలత, గిరిబాబు, వీరబోయిన పంచలింగం, మారగొని నగేష్, జర్నలిస్టులు జాజాల కృష్ణ, సంజీవ, రాంప్రసాద్, పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శులు పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ్మా, మురలయ్య, నలపరాజు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

స్థానిక ఎల్ఐసి నల్గొండ బ్రాంచ్ 1 ముందు ఎల్ఐసి ఏఓఐ సికింద్రాబాద్



మిర్యాలగూడ

డివిజన్ అధ్యక్షులు నలపరాజు సైదులు సిఐటియు జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏవో ఐ, ఐసీఈయు నాయకులు మైనంపాటి అరుణ, సుంకి దేవేందర్,ప్రజ్ఞాపురం శివశంకర్ నాగార్జున మహేశ్వరి నోముల నాగమణి ఖమ్మంపాటి సైదులు, కమ్మంపాటి యాదయ్య, నాగార్జున, వెంకన్న, బోగారి వెంకన్న, అంకురి పృథ్వి, గడ్డం ప్రభాకర్ రెడ్డి, షణ్ముఖ చారి, హరిప్రసాద్, చిన్న శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, ఎరుకల యాదగిరి, మల్లేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కనగల్

కనగల్ మండలంలో..

మేడే సందర్భంగా కనగల్ మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద ఆ పార్టీ సీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి జెండాను ఆవిష్కంచారు. ఈ సందర్భంగా ఆమె కార్మికులు చేసిన పోరాటాలు, సాధించుకున్న హక్కులపై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిని బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు ఖానుగు లింగుస్వామి, అక్రమ్, నెలగొందరాసి లింగయ్య, సుల్తానా , బ్రహ్మానంద రెడ్డి , పార్వతమ్మ , మంజుల, మామిడి యాదయ్య, వేముల సాయమ్మా, వలికి యాదయ్య, వేముల రామలింగం ,వెంకన్న , పార్వతమ్మ , తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం

శాలిగౌరారం : మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద మేడే జెండాను ఆ పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యురాలు కందాల ప్రమీల,ఆవిష్కరించి న తదనంతరం కార్మికుల హక్కుల గురించి ఆమె మాట్లాడారు. అవరవీరుల స్ఫూర్తితో బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కమిటీ సభ్యులు లేళ్లేల బాలకృష్ణ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య నాయకులు తెలుకుంట్ల జగన్ మక్కా బుచ్చి రాములు కల్లూరి లింగయ్య డెంకాల లింగయ్య సిరిపంగి అంజి సై దుల సీన్ గుండాల సత్య నారాయణ చాలకాని పరమేష్ మారోజు సత్య నారాయణ దండ



చండూరు

సోమిరెడ్డి బట్ట రామచంద్ర , తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మేడే సందర్భంగా మండలంలోని నేర్మటలో సీపీఐ(ఎం) జెండాను, చండూరు మున్సిపాలిటీ లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్ పని ప్రదేశాలలో సీఐటీయూ జెండాను సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సీఐటీయూ మండలమండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాశం లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నేపర్తి చిన్నవెంకన్న, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులు నాగిల్ల లక్ష్మయ్య, బేర



మర్రిగూడ

బిక్షమయ్య, దాసరి కృష్ణయ్య, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : కార్మికులు తమ రక్తం దార పోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని కార్మికుల అదనపు విలువ పంపిణీ జరగాల్సిందేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు.మే డే సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరించి,మండలంలోని ఇందుర్తి,శివన్నగూడ గ్రామాలలో సీఐటీయూ జెండా ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యుల మైలసత్తయ్య, కొట్టంయాదయ్య ,పోలే పల్లి రాములు, పగిళ్ల రామచంద్రం లపంగి లింగయ్య,పిడి గల వెంకటయ్య,లక్ష్మణ్ ,ముత్యాలు,నరేష్,ఐద్వా మండల నాయకురాలు దామెర లక్ష్మి ,హేమలత, ఇందిరమ్మ, సిద్దగొని మహేష్ పిట్టల రమేష్ ,సుప్పరి హనుమంతు, శ్రీరాములు,మారగోని సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం జరుగుతున్న పోరాటం పై యాజమాన్యాల దాడికి బలైన అమరుల రక్తంలో నుండి పుట్టిన ఎర్రజెండా అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కులు



మిర్యాలగూడ

సాధించినది అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జెండాను , గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్, భవన కార్మికుల యూనియన్, పని ప్రదేశాలలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను , వేట యాదయ్య , సీనియర్ నాయకులు చిక్కుల నరసింహ, యాస రాణి వీరయ్య , యాట రాజు, రెడ్డి మల్ల యాదగిరి , ఎర్ర అరుణ , పెద్దమ్మ , అండాలు , స్వరూప, లలిత, ఎంకులు తదితరులు ఉన్నారు.

చిట్యాల టౌన్ : మండల కేంద్రం తో పాటు ఉరుమడ్ల గ్రామంలో సీఐటీయూ జెండాను ఆ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేశ్



చిట్యాల

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. అంతకుముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మేకల లింగయ్య ,స్మారక భవనం వద్ద అవిశెట్టి శంకరయ్య, ఉరుమడ్ల గ్రామంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ వద్ద ఉయ్యాల మారయ్య, లారీ డ్రైవర్స్ యూనియన్ వద్ద ఎండి అజీజ్ ,హమాలి కార్మిక సంఘం వద్ద మోటే కృష్ణయ్య ,ఐడియల్ వర్కర్స్ యూనియన్ వద్ద నాగయ్య, క్లాత్ అండ్ రెడిమేడ్స్ వర్కర్స్ యూనియన్ వద్ద అఫ్జల్, భవన నిర్మాణ కార్మిక సంఘం వద్ద స్వామి, కనకదుర్గ సెంటర్ వద్ద శీలా రాజయ్య ,ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ దగ్గర బరాల స్వామి, కూరగాయల హమాలీ వర్కర్స్ యూనియన్ వద్ద దూడల యాదయ్య లుజెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,ఆ పార్టీ రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, వివిధ ప్రజాసంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, కడకంచి నరసింహ, ఏనుగు వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలం వెలిమినేడు, గుండ్రాంపల్లి, ఏపూరు, పేరేపల్లి, ఉరుమడ్ల, పిట్టంపల్లి గ్రామాలలో బుధవారం మే డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కార్మికులు ప్రదర్శనలు నిర్వహించారు. సీపీఐ(ఎం) రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులుమెట్టు నర్సింహా , మెట్టు పరమేష్,జోగు లక్ష్మయ్య ఐతరాజు నరసింహ, అంతటి యాదయ్య, కత్తుల యాదయ్య, పి నరేష్ ,ఆరూరి శంభయ్య, కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, సిరిపంగి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, గ్రామపంచాయతీ వర్కర్లు మంగమ్మ వెంకటేష్ వర్లు ముత్తి,వెంకటమ్మ హమాలీ కార్మికులు వెంకటేశ్వర్లు సైదులు కృష్ణయ్య వెంకటయ్యలి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద అడిశర్లపల్లి: మేడే సందర్భంగా మండలకేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ జెండాలను ఆవిష్కరించారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల,వాటి అనుబంధ, కార్మిక సంఘాల అధ్వర్యంలో ఆయా కార్యాలయాలలో జెండాలు ఎగురవెసి మేడే ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఆయా సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు, తదితరులు పాల్గొన్నారు.



పిఏపల్లి

నాంపల్లి : మేడేను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ రంగాలకు సంబంధించిన యూనియన్ లు , సీపీఐ(ఎం), సీఐటీయూ జెండాలను జెండాలను ఎగరేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ,మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, హమలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పూల శివ, గోపాల్, సత్తయ్య, యాదయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్, నరసింహ, లింగస్వామి ,అశోక్ , భవన నిర్మాణ కార్మిక సంఘాలు అధ్యక్షులు నేర్లకంటి పురుషోత్తం, నాంపల్లి శ్రీనివాస్, ధోటి నరసింహ, కామీంశెట్టి శ్రీకాంత్, యాదయ్య కొండయ్య ఆంజనేయులు ఈశ్వరయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్ కార్యదర్శి పల్లేటి హరికృష్ణ,ఉపాధ్యక్షుడు వెంకటయ్య, స్వామి, ఇరిగి వెంకటయ్య, మరియమ్మ సులోచన, వివో ఏల సంఘం మండల అధ్యక్షురాలు ఎస్.కె సైదాబేగం, కోరె అలివేలు పాల్గొన్నారు.



నాంపల్లి

నార్కట్ పల్లి : మండలకేంద్రంలో 20కేంద్రాల్లో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింత పల్లి బయన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు , కొప్పు శ్రవణ్, ఎస్.కె నన్నే సాహెబ్, జాలయాదమ్మ , మహిమూద్ అలీ, అర్థం శ్రీనివాస్, ఆమనగంటి ఐలయ్య,ఆమనగంటి నరేష్, గోపి,మర్రి యాదగిరి, మంద గోపాలు, మంద ఎల్లయ్య, ఆమనగంటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి



పది ఫలితాల్లో సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ

నవతెలంగాణ -మిర్యాలగూడ

పదవ తరగతి ఫలితాల్లో సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన సాదియా 10 జీపీ సాధించారు. సిహెచ్ నిత్య రూపిని, ఏ యశ్వంత్, ఎల్. ఆస్మిక, ఎస్కే నౌసిన్, ఎస్ శ్రీనిధి, జే నక్షత్ర, సిహెచ్ అన్షిత, ఎస్ కె హమీద్, బి.కరుణ్, కె.సాయి కృష్ణ, ఎల్.చరణ్,డి సాయి జశ్వంత్, ఎస్.శరణ్య 18 మంది 9.8 జీపీఏ సాధించారని, సిహెచ్. తన్వి శ్రీ,శ్రీ చందన, ఎండి సానియా, పి గోపీనాథ్, హారిక, జి సాత్విక్, హన్సిక, వాగ్దేవి, ఎం మహేందర్ రెడ్డి లు 9.7 జిపిఏ, 18 మంది 9.5 జీపిఏ, 13 మంది 9.0 జీపిఏ సాధించాలని ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత 24 సంవత్సరాలుగా ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడం లక్ష్యంగా పాఠశాల విద్యా బోధన అందిస్తుందన్నారు. 100% ఉత్తీర్ణతో మెరుగైన విద్యాబోధన అందిస్తున్నామని చెప్పారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతోపాటు కరస్పాండెంట్ ఆలుగుబెల్లి శిరీష ఉపాధ్యాయులు అభినందించారు.



పదవతరగతి ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ ప్రభంజనం

నవతెలంగాణ -మిర్యాలగూడ

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక హౌజింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ పిల్లలు విజయ దంఖా మోగించారు. ఉబ్బపల్లి శివాని, షేక్ అస్ర లు జి పిఏ 10 సాధించి చదువులో ప్రతిభను చాటారు. మద్దెల వెన్నెల, సమియా ఫిరదౌస్, ముంగటివార్ అఖిల్, నక్కా అరుంధత్తు లు 9.8 తో విజయాన్ని సాధించారు. కత్రి ధీరజ్ సింగ్, షామైలా తస్వీర్, శేషగిరి పల్లవి, షేక్ ఉజయర్ పాషా, బోయనపల్లి జగన్నాద్, గజ్జెల జాహ్నవి లు 9.7 తో జిపిఎస్ సాధించారు. డి. సంజయ్ రెడ్డి 9.5 తో, ఎన్. రామాంజనేయులు నాయక్, కె. సంజయ్, షేక్ షహనాజ్, అంబటి మంజు, నామ అర్జున్ లు 9.3 తో, కె. సాయి గౌతమ్ రెడ్డి , ఎమ్. చందన, జి. మిథున్ కుమార్, జి. అనూష, మంచాల మోక్షిత్ లు 9.2 తో, పి. నూతనసాయి, పి. అరవింద్, బూరుగు యశ్వంత్, మంచాల గీత, షేక్ సమీర్, ఎం. డి. హుజీఫ, పిట్టల రేవంత్ లు 9 జిపిఎతో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ . కె. కె. జయరా జన్ ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో శ్రీ చేతన ప్రతిభ

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్ష పరీక్షల్లో మండలం కేంద్రంలోని శ్రీ చేతన ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు .100% ఫలితాలతో ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి బుధవారం వెల్లడించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ. పాఠశాలలో మొత్తం 10వ తరగతి పరీక్షలకు 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 42 మంది ఉత్తీర్ణతులు అయినట్లు చెప్పారు అందులో బొబ్బిలి గోపిక 10 జీపీఏ, శ్రీ రామోజు శ్రీజ శ్రీ కి 10 జీపీఏ వచ్చినట్లు ప్రకటించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎంజేపీలో 100శాతంఫలితాలు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల నార్కట్ పల్లి విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఫలితాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బిల్ ఖీస్ జహని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 70 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 70 మంది విద్యార్థులు పాస్ అయినట్లు చెప్పారు పాఠశాలలో 9.8 జీపిఏతో విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె అభినందించారు.

చౌగొని లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన లక్ష్మయ్య దశదినకర్మ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మేడే రోజు చైతన్య నగర్ లో చౌదరి ఫంక్షన్ హాల్ లో నడుస్తున్న పతంజలి నిత్య యోగ సెంటర్, జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంజలి యోగ సెంటర్ నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో సుమారు 70 మందికి బీపీ షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యకమంలో విజన్ కంటి నిర్వాహకులు జాఫర్ జనయేత్రీ ఫౌండేషన్ కార్య నిర్వాహ అధ్యక్షుడు పోగుల సందీప్, నాగేందర్ శ్రీనివాస్ కిరణ్ రెడ్డి నాగిరెడ్డి యోసన్న రెడ్డి మంగాదేవి లక్ష్మి జ్యోతి రమ కుమారి వసంత పద్మ రాజ్యలక్ష్మి విజయ అరుణ అలివేలు జయ సౌమ్య నాగరాణి లావణ్య శ్రీనివాస్ రెడ్డి యాదగిరి కృష్ణ సాహిర్ సాయి అఖిల్ చరణ్, మదీహ ఫాతిమా, వరలక్ష్మి, నసీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాం దగ్ధం



నవతెలంగాణ-తిరుమలగిరి

గడ్డివాము దగ్ధమైన ఘటన తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాటిపాముల గ్రామానికి చెందిన నిరుపేద రైతు పాక గట్టయ్య తండ్రి కొండయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. బుధవారం గ్రామంలో ఉన్న 11 కెవి హై వోల్టేజ్ లైన్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు పశువుల కోసం ఏర్పాటు చేసుకున్న దాదాపు 400 మోపుల గడ్డి వాము పై పడటంతో పూర్తిగా కాలిపోవడం, పక్కనే ఉన్న ఎడ్ల బండి కూడా కాలిపోవడంతో రైతు గట్టయ్య బోరున విలపించారు. కాలిపోయిన గడ్డి, ఎడ్ల బండి విలువ 50,000 ఉంటుందని బాధితులు పేర్కొన్నారు. బాధితుడు నష్టపోవడంతో తనకు ప్రభుత్వ పరంగా తగిన ఆర్థిక సాయం అందించాలని ఆయన అధికారులను కోరారు.

ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని పాస్టర్ యేసయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని నయానగర్ బాప్టిస్ట్ చర్చ్ 30 సంవత్సరాల వార్షికోత్సవ సందర్భంగా పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో మూడు రోజుల వేసవి తరగతుల ఘనంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో కార్యక్రమంలో పదవ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా సన్మానం చేసి మాట్లాడారు.ఈ వేసవి తరగతుల బైబిల్ క్లాసులో పాల్గొని బోధించిన టీచర్లకు సర్టిఫికెట్లు అందించారు. వచ్చిన స్టూడెంట్స్ అందరికీ ప్రత్యేక బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ క్రిస్టియన్ కో ఆప్షన్స్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య, విజయానంద్ వి బి ఎస్ కోఆర్డినేటర్ ద్రాక్షావల్లి, తబిత, జీవని, నాన్సీ నిమ్స్, రాంబాబు తమలపాకుల సైదులు, స్టీఫెన్ స్రవంతి, సుధా, తదితరులు పాల్గొన్నారు.

చికాగో అమరవీరుల స్ఫూర్తితో ..ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

చికాగో అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా బుధవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం ముందు ఆ పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు సాగించిన పోరాటంలో అనేకమంది కార్మికులు చనిపోయారని కార్మికుల రక్తం నుండి ఎర్ర జెండా పుట్టిందన్నారు. చికాగో అమరవీరుల పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా 18 గంటల పని విధానం రద్దయిందన్నారు. దాని మూలంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం రోజుకు ఎనిమిది గంటలు పని సాధించటం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారం కొచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తుందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మే డే ఉత్సవాల్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య, మేకన బోయిన శేఖర్, కొప్పుల రజిత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, చిత్రం భద్రమ్మ, వజ్జ వీరయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : అమెరికా దేశంలో చికాగో నగరంలోని అమరవీరుల పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్రంలో



సూర్యాపేట రూరల్..

అధికారం ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మిక చట్టాలనురద్దు చేస్తుందన్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మండల నాయకులు బొజ్జ శీను తొట్ల లింగయ్య అంజేపెల్లి లక్ష్మయ్య తొట్ల అచ్చయ్య సామ వెంకట్ రెడ్డి కూసు సైదులు శాఖా కార్యదర్శులు గజవెల్లి శ్రీనివాసరెడ్డి సామ సురేందర్ రెడ్డి నాగభూషణం వెంకట ముత్యం రవి శ్రీను ముండ్ల సంజీవ సాయి రెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మే డే సందర్భంగా సీపీఎం జెండాను ఆవిష్కరించారు మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి గాజుల జానయ్య గజెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.

సెంటర్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాం దగ్గర

మేడే పోరాట స్ఫూర్తితో ఫాసిస్టు మోది ప్రభుత్వాన్ని మే 13 న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కార్మికులంతా ఐక్యమై ఓటు వేసి గద్దె దింపాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. జిల్లా కేంద్రం లోని సెంటర్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గోదాం దగ్గర మేడే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అమే సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. మే 13 న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసి బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తే తప్ప దేశానికి,రాజ్యాంగానికి రక్షణ ఉండదని అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో మోదీని గద్దె దింపాలని లక్ష్మీ కార్మికులను కోరారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ గిడ్డంగుల సంస్థ లల్లో పని చేసే హమాలీల కడుపు కొట్టి ప్రయివేట్ గిడ్డంగులకు అనుమతులు ఇవ్వడం వల్ల ప్రభుత్వ గిడ్డంగులల్లో పని చేసే కార్మికులకు పని లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి, హమాలీ సొసైటి సంఘము అధ్యక్షుడు బాలరాజు, హమాలీ మేస్త్రిలు శంకర్ నాయక్, లక్ష్మన్న, యాదన్న, నర్సన్న, శ్యామ్, పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే యాకయ్య ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, పల్లె అనిల్ కుమార్ డిలాలు ఆర్ శ్రీను డి శ్రీనివాస్ చారి ,ఆర్ సత్యనారాయణ, బి రమేష్, ఏ



సీనయ్య, ఎస్ అంజయ్య ,ఎస్కే షాబుద్దీన్, విప్లవ్ గోవర్ధన్, వంశీ ,రాఘవులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో యస్.డబ్ల్యు.ఎఫ్ ఆధ్వర్యంలో

పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సీనియర్ నాయకులు దామెర యాదగిరి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ ,డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య ,కోశాధికారి బైరు శ్రీకంట్లం ,శ్రీనివాస్ రెడ్డి ,జానీ పాషా ,కృష్ణ ,లింగయ్య ,పిచ్చయ్య ,ఎల్లమ్మ ,యాకమ్మ పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మేడే...

పట్టణంలోని ఏపూర్ బస్టాండ్(నల్లాల బావి) వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన ఐఎన్టీయూసీ జెండా ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, అంజాద్ అలీ పాల్గొన్నారు.

తుంగతుర్తి : కార్మికులకు బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం జరిపిన పోరాటాల్లో ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మేడే పర్వదినం అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం సీపీఐ(ఎం), సీఐటీయూ, ఏఐటియుసి,హమాలి యూనియన్,ఆటో యూనియన్, బిల్డింగ్ వర్కర్స్ వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఈ ప్రభుత్వాలు పని ఎక్కువ వేతనం మాత్రం తక్కువ ఇస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ,ఓరుగంటి అంతయ్య, ఎనగందుల విష్ణుమూర్తి, బొంకురి శ్యాంసుందర్, నగేష్,శేఖర్, ఎల్లయ్య,ముత్తయ్య, దేవరాజ్ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : కార్మికుల హక్కులు రక్షించబడాలి అంటే ,కర్షకులకు గిట్టుబాటు ధర రావాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చెరుకు సత్యం అన్నరు.సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో మేడే సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చెరుకు సత్యం సిపిఎం పార్టీ పథకాన్ని ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి గ్రామ శాఖ కార్యదర్శి జనగం సత్తయ్య మండల కమిటీ సభ్యులు పొదిల అంజయ్య, మండల నాయకులు మండల రెడ్డి వెంకట్ రెడ్డిపాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో , మండల కేంద్రం కల్లూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో అధ్యక్షులు యారవ శ్రీను, పట్టణ కేంద్రంలోని సిఐటియు జెండాను ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మండలంలోని కల్లూరు గ్రామంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిఐటియు జెండాలను ఎగురవేశారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ నీలా. రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలోపారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాయా లనుకున్న, మతోన్మాద కార్పొరేట్ బిజెపికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ, హమాలీ, మిల్లు డ్రైవర్స్, ఆటో యూనియన్, తోపుడు బండ్ల యూనియన్, గ్రామీణ హమాలీ, వేర్హౌస్ కార్మికులు మరియు రైతు సంఘం నాయకులు పాతూరి శ్రీనివాసరావు, అనగంటి మీనయ్య, వాసా సంపత్ ,ఎడ్ల సైదులు, మర్రి నాగేశ్వరరావు, మొగిలిచర్ల రుద్రమ్మ కృష్ణవేణి సత్తార్, కరిముల్లా, కోదాటి సైదులు, గుర్రం ఏసు. జొన్నలగడ్డ వెంకన్న , సట్టు వెంకన్న, కోటయ్య, బంకు శీను బుడిగ ధనుంజయ గౌడ్, పర్వనబోయిన సైదులు, సిరికొండ శ్రీనివాసు, ఉప్పెల్లి ముత్యాలు, రాము, పల్లె శ్రీను, ఉప్పెల్లి వెంకటయ్య చిన్న శీను, కోటయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి:మే డేను పురస్కరించుకొని మండ లంలోనూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జెండాను ఆవిష్కరించి ఘనంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యదర్శి వజ్జే శ్రీనివాస్ జండాను ఆవిష్కరించారు. ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వెంకన్న శ్రీనివాస్ శ్రీకాంత్ చెనబోయిన వీరయ్య కుప్పోజుయాదగిరి సంపత్ వెంకన్న పనస భద్రయ్య సూరి యాదగిరి వీరస్వామి కనుక నరసయ్య భైరబోయిన రాంబాబు , కోమారి మహేష్, దాసరి స్వామి,, మామిడి సురేష్, మామిడి సైదులు,కొమరి నాగరాజు పాల్గొన్నారు.

తిరుమలగిరి :తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, సామాజిక తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, బీసీ సంఘం

రాష్ట్ర నాయకులు తన్నీరు ప్రభు, పత్తేపురం విజయ్, కడారి లింగయ్య, పోరెళ్ల లక్ష్మయ్య, పాల్గొని మాట్లాడారు. అంతర్జా తీయకార్మికుల దినోత్సవం కార్మిక వర్గాలు మరియు శ్రామికులు ప్రజల పోరాట సహకారంతో మే ఒకటవ తారీఖున అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకుంటామని చరిత్రలోకి వెళ్తే.1886వ సంవత్సరములో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని చికాగో నగరంలో సుమారు రెండు లక్షల మందితో కార్మికుల పని దినాలను ఉద్దేశించి సభను ఏర్పాటు చేసుకొని రోజుకు 8 గంటలు పని చేయాలి, శ్రమకు తగ్గ వేతనం ఇయ్యాలి అనే కాన్సెప్ట్ తో ఈ సభ జరిగినదని, ఈ సభలో కార్మికులు తీసుకున్న నిర్ణయాల చేత ఎనిమిది గంటల పని దినాలు పనికి తగ్గ వేతనం నిర్ధారించబడినదన్నారు. ఆ సభలోనే పారిశ్రామిక వేత్తలు కొందరు ప్రభుత్వంతో కుమ్మక్కై కాల్పులు జరపడం జరిగింది అందులో అనేకమంది కార్మికులు కూడా మరణించారన్నారు. తడిసిన రక్తపు బట్టను చేతబట్టి ఒక కార్మికుడు చెయ్యి పైకెత్తాడు ఎర్ర క్లాత్ తో ఎర్ర జెండా దానిని కార్మికులు ఎర్రజెండా గుర్తుగానే నిర్ధారించుకున్నారు. నాటి నుండి ప్రతి సంవత్సరం మే 1 వ తారీఖున ప్రపంచ కార్మిక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆ తర్వాత యూరప్లో కూడా 1889వ సంవత్సరములో అక్కడి కార్మికులు కూడా ఏకమై ఒకటవ తారీఖున ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరుపుతున్నారన్నారు.

చివ్వేంల : మేడే స్ఫూర్తితో నేటి ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పైన బలమైన ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు.మేడే ఉత్సవాల్లో భాగంగా కుడ కుడ లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం చట్టాల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) టూ టౌన్ కమిటీ సభ్యురాలు పిండిగ నాగమణి ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్, నాయకులు మద్దికుంట్ల వెంకన్న, మద్దికుంట్ల సైదులు ,డాక్టర్ లక్ష్మీనరసయ్య, కంచుగట్ల శ్రీనివాస్, ఆవుదొడ్డి భాగ్యమ్మ, సైదమ్మ, బాబుమియ, రామచంద్రు,కంచుగట్ల ఎల్లయ్య,ఏలియా, ఎలమం చమ్మ పాల్గొన్నారు.

మండల కేంద్రంలోపాటు,ఉండ్రుగొండ, వల్లభాపురం, తిమ్మాపురం, గుంపుల గ్రామాలలో



మోతే...

138 వ మే దినోత్సవం సందర్భంగా జెండాను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బచ్చల కూర రామ్ చరణ్ ఆవిష్కరించారు. పలు కార్యక్రమాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్ కుమార్, సిపిఎం మండల కమిటీ సభ్యులు నాచపోయిన భూసయ్య, తుడుసు సోమయ్య, జటంగి వెంకన్న, కొల్లూరి బాబు, బొప్పాని సులేమాన్, సీఐటీయూ నాయకులు అమ్మయ్య , ఏసు, లక్ష్మణ్, నవీన్, రవి, నాయకులు బలుగూరి వెంకన్న, దుర్గయ్య, వీరయ్య, లింగయ్య, బచ్చలి కన్నయ్య, పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్ : మండల కేంద్రంలో మేడే వేడుకలు సీపీఐ (ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అరుణ పతా కాన్ని కోడూరు మల్లయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు అబ్బ గాని బిక్షం , సిఐటియు మండల కార్యదర్శి యతాకుల వెంకన్న, మాతంగి ఈదయ్య, యాతాకుల మల్లయ్య , నగిరే ఎల్లయ్య, మాతంగి పాపయ్య మల్లయ్య ,మాతంగి రావులమ్మ పాల్గొన్నారు.

మోతే : చికాగో అమరవీరుల స్ఫూర్తితోపాలకుల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం ఆ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు రాఘవపురం సిరికొండ రావిపాడు తుమ్మలపల్లి గ్రామాలలో నామవరం గ్రామంలో మేడే నిర్వహించారు. అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే లో పాల్గొని మట్టి పెళ్లి సైదులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు దారతత్వం చేస్తూ పేదలపై రైతులపై కార్మిక వర్గంపై అధిక ధరలు మోపుతుందన్నారు ఈ మేడే కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య ,బూడిద లింగయ్య ,కే సత్యనారాయణ ,చర్లపల్లి మల్లయ్య ,దోసపాటి శ్రీను, సోమ గాని మల్లయ్య ,వెలుగు చేగువేరా, మధు, రేపాల వెంకన్న ,బోడ పట్ల హుస్సేన్ ,కాంపాటి జానయ్య ,ఎలిగే వెంకటరెడ్డి ,బ్రహ్మచారి ,బి నాగయ్య, సిఐటియు నాయకులు సైదులు రంగయ్య ,గట్టు శ్రీను, కంకణాల అంజి, నాయకులు మల్సూరు, ఎల్లయ్య పాల్గొన్నారు.

హుజూర్నగర్రూరల్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) ఆఫీసులో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పోసనబోయిన హుస్సేన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం, శాఖ సభ్యులు చీకూరి తిరుపతయ్య, కాలవ వెంకటేశ్వర్లు, అన్నపునేని మాధవరావు, చిన్న సాయిలు, సైదులు, అన్నపునేని అన్వేష్, అనంతుల వెంకట్నారాయణ, కోటేశ్వరరావు, నరసింహారావు, బి. రవి, సింధు, శీను, రాంబాబు, గురవయ్య, పుల్లయ్య, లక్ష్మయ్య, అంజయ్య పాల్గొన్నారు.

పాలకీడు : మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ తదితరులతో కలిసి జెండా ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు మండల కేంద్రంలో జెండా ఎగురవేశారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో మండల బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు కత్తి దానయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మట్టేష్, ధనమూర్తి, యేసు రత్నం, వడ్డె సైదయ్య, పురుషోత్తం రెడ్డి, రావి పహాడ్ మాజీ సర్పంచ్ నంబూరు కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ యూత్ నాయకుడు సతీష్ పాల్గొన్నారు.

మఠంపల్లి: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, మెయిన్ రోడ్ లోని కార్మికుల అడ్డలో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ ,మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఎస్



చివ్వేంల...

జగన్ మోహన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా,కే వెంకట్ రెడ్డి,జాల తిరుపతయ్య,కే కోటయ్య, బి చెంబయ్య,పొడిచెట్టి రాము, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎల్లావుల నాగయ్య, యాదవ్ పార్టీ ఉపాధ్యక్షులు కురి కాశయ్య, ప్రధాన కార్యదర్శి గొట్టం ప్రకాష, బైరి శ్రీను, లక్ష్మణ్ రాజు బొమ్మ కంటి బాలనాగయ్య షేక్ సైదులు,బుడిగ శ్రీను,వై ప్రభాకర్, ఏసు, మట్టయ్య, బుడిగ నారాయణ, బుడిగ నాగులు, బుటిగా బాలరాజు, కుర్రి సత్యనారాయణ, వినోదు, నవీను, శంకరయ్య, వెంకటేశం, నాగరాజు పాల్గొన్నారు.

చిలుకూరు: దోపిడి రాజ్యం పోవాలి కార్మికుల రాజ్యం రావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె. నరసింహారావు అన్నారు. బుధవారం మండలంలోని బేతవోలు గ్రామంలో మేడే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులతో ఎర్రజెండా ఎగరేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పిల్లి వీరమల్లు, వెంకటయ్య లింగయ్య కృష్ణ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెన్పహాడ్ :

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సిపిఐ(ఎం) అనుబంధ సంస్థ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రణపంగ కృష్ణ మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఎగరవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చి రాములు, నెమ్మాది లక్ష్మి, సిఐటియు నాయకులు జిపి కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనియాకుల శీను, ఒగ్గు శీను, కోట సైదులు, అంజయ్య, రణపంగ వెంకన్న, నరసయ్య, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల కేంద్రంలోని యాదవ్ బజారులో, బొడ్రాయి సెంటర్లలో



చింతలపాలెం...

సీపీఐ(ఎం), గ్రామ హమాలి సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల ప్రధాన కార్యదర్శి కందుల సుందర మల్లేశ్వర రెడ్డి మాట్లాడారు. అలాగే టిప్పర్ యూనియన్ డ్రైవర్ల ఆధ్వర్యంలో ఏఐటియుసి వారు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు షేక్ జానీ, మునగ పెద్ద రామయ్య, చినరామయ్యా, గ్రామ కార్యదర్శి పుల్లయ్య, సీతారాములు, రామకృష్ణ, శ్రీను, రామకోటి, సైదులు, హమాలి సంఘం సభ్యులు మదార్, వెంకటి, మహిళలు బూలాక్ష్మి, టిప్పర్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు దాసు బ్రహ్మం, డ్రైవర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కర..

నెమలిపురి గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగ కార్మికులు మేడే సందర్భండా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ గౌస్మియా, రహీం, ఖాదర్, ఖాసీసాబ్, అబ్దుల్, బూర సైదులు, జానీ, కరీం, వెంకటి, రఫీ, మజీబ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హుజూర్నగర్: ప్రపంచంలో అనేక దేశాలలో కమ్యూనిజం ఉందని కమ్యూనిజం అంటే నిజం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మేడే ను పురస్కరించుకొని హుజూర్ నగర్లో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొని అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. కమ్యూనిస్టులుగా తాము కార్మికులకు, కర్షకులకు అన్ని విధాలుగా అండగా



నేరేడుచర్ల...

ఉంటామన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సహాయ కార్యదర్శి ఎల్క సోమయ్య గౌడ్ ల అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రజాసంఘాల నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, ఇందిరాల త్రివేణి, తుమ్మకొమ్ము యోనా, చిన్నం వీరమల్లు, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు, పాశం వెంకటనారాయణ, పానుగుపాటి కృష్ణారావు, నర్సింగ్ లింగమ్మ ,ఇందిరాల లక్ష్మి, లింగమ్మ, తుర్క వీరయ్య ,పిట్టల నాగేశ్వరరావు, శీలం సాంబయ్య, శీలం వెంకన్న ,చింతకాయల పర్వతాలు ,ఎల్లంశెట్టి వీరస్వామి, సిహెచ్. హీరో, మీసాల వీరబాబు ,అబ్రహం, దుగ్గి అన్నపూర్ణ ,శీలం వేరు, పినకాపు వెంకటరెడ్డి , భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు శీలం వేణు, కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ, షేక్ ముస్తఫా, కార్పెంటర్ వర్కర్స్ అధ్యక్షులు పెద్దోజు సూర్యనారాయణ చారి, శ్రీ మహర్షి, వాల్మీకి, మెహతార్ సంగం జిల్లా అధ్యక్షులు విహేల్ రాజు ,రాకేష్, ఇంటి తిరపయ్య, లాలయ్య, సుల్తానా, రాధా ,గోపమ్మ, బచ్చలకూర రవి, సైదులు ,రాజేష్, శీలం వీరబాబు, సరిత, రామకృష్ణ ,అశోక్ రాజు, అంజయ్య ,నాగేశ్వరావు ,ఉపేందర్ గౌడ్ ,శ్రీకాంత్, పద్మనాగమ్మ పాల్గొన్నారు.

కోదాడరూరల్: కార్మికులకు అండ ఎర్ర జెండా అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏం ముత్యాలు అన్నారు. బుధవారం పట్టణంలో సిఐటియు కార్యాలయంలో మేడే సందర్భంగా కార్మికులతో సభ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు జుట్టు కొండ బసవయ్య కాటయ్య, రాముడు, షేక్ రెహమాన్, సిహెచ్ భీమయ్య జి మరియన్న , సతీష్, గడ్డమీద శ్రీను, రవీందర్ రెడ్డి ,ఏసోబు, కొండలు పాల్గొన్నారు.

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులోని సాయి గార్డెన్ ఫంక్షన్హాల్ నందు బుధవారం రామాపురం క్రాస్రోడ్లోని కాకతీయ టెక్స్ టైల్స్ పరిశ్రమలో గతంలో పనిచేసిన, ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులందరూ మే డే సందర్భంగా కార్మికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆత్మీయ సమ్మేళనం సమన్వయ కమిటీ సభ్యులు ఏ శ్రీను, ఎం నాగార్జున, పి వెంకటేశ్వరరావు, ఎస్ శివ, రవికుమార్, మరియన్న పి వి వి.సత్యనారాయణ, ఎస్ ప్రసాద్, బి వెంకటనారాయణ, సిహెచ్ విజయ్ పాల్ పాల్గొన్నారు.

నాగారం: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో, మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ వజ్జ సైదులు మాది శ్రీరాములు సిపిఎం పార్టీ మండల నాయకులు కండే బిక్షం దేవరకొండ యాదగిరి చెరుకు యకలక్ష్మి దేవరకొండ వెంకన్న స్వరూప కండే పద్మ పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంతో పాటు కొక్కిరేణి.జ గన్నాథపురం గ్రామాల్లో సిపిఐ(ఎం)సి పిఐ.ఐఎన్ టియుసి.ఆధ్వర్యంలో బుధ వారం వేర్వేరుగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పలు సెంటర్లలో నాయకులు సిపిఐ(ఎం) జండాల ను అవిష్క రించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వ ర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరా వు,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంక ట రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య,నాయకులు ఎస్ కె సైదా,బు ర్రి శ్రీరాములు, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, జూ లకంటి కొండారెడ్డి, జూలకంటి విజయ లక్ష్మి, వీరబోయిన వెంకన్న,నందిగామ సైదులు,సిపిఐ నాయకులుచిల్లంచర్ల ప్ర



భాకర్,సిహెచ్ సీతారామ్,కొప్పుల జైపా ల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటే శ్వరరావు పాల్గొన్నారు.

గరిడేపల్లి: కార్మకశక్తి లేకుంటే ప్రపంచ శక్తి శూన్యమని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ అన్నారు. మండలంలోని రాయినిగూడెం, కీతవారిగూడెం, పొనుగోడుతో పాటు గరిడేపల్లి ఎంఎస్. భవన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మేడే ఉత్సవాలను ఘనంగా జరపుకునానరు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి, తుమ్మల సైదయ్య, బొల్లిపల్లి శ్రీనివాస్ జుట్టుకొండ వెంకటేశ్వర్లు, యానాల సోమయ్య, దోనపాటి బిక్షం, పటాన్ మహబూబలీ, దోసపాటి సుధాకర్ సుందరి వీరరాఘవులు బత్తిని సైదులు నందిపాటి మట్టయ్య బోలిపల్లి వెంకటప్పయ్య గోవగాని సత్యం, బిక్షం, సైదులు, నర్సిరెడ్డి, రాజు, ఉమా, పద్మ, మామిడి గోపిచారి, మల్ల వెంకన్న, శ్రీనివాస్, బిక్షం, గోపి వెంకన్న కోటేశ్వరావు పాల్గొన్నారు.

జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని మే నెల 1 వ తేదీ నుండి 30వ తేది వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి రాహుల్ హెగ్డే బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా లో ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్నగర్



హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో మరణించిన పలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి బుధవారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గరిడేపల్లి మండలంలో తాటి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులైన మండల ఎంపీటీసీ కడియం స్వప్న వెంకటరెడ్డిలను కలిసి తాటి నర్సిరెడ్డి మరణాన్ని గల కారణం తెలుసుకున్నారు అదేవిధంగా హుజూర్నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కట్టా సతీష్ తండ్రిగారైన కట్ట వెంకటేశ్వరరావు కుటుంబాన్ని ఇదే గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు తూశ్చూరిసైదులు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, హుజూర్నగర్ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, హుజూర్నగర్ పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్, జక్కుల నాగేశ్వరరావు, అబ్దుల్ నబీ, పత్తిపాటి నాగరాజు, గుజ్జుల అంజిరెడ్డి, శ్రీహరి, దొడ్డ నరసింహారావు, ప్రత్తిపాటి ఉపేందర్, కట్ట శ్రీనివాస్, నర్సిరెడ్డి, వెంకట్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పోలింగ్ కేంద్రాలు పటిష్టంగా ఉండాలి'

నవతెలంగాణ-చిలుకూరు

పోలింగ్ కేంద్రాలు పటిష్టంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాబోవు ఎంపీ ఎలక్షన్ల పోలింగ్ కేంద్రాలైన జడ్ వి హెచ్ ఎస్ పాఠశాల పిఎస్ పాఠశాలలోని 111,



112, 113, 114, 115, 116 కేంద్రాలను పరిశీలన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎలక్షన్ అధికారులకు ఓటర్లకు టాయిలెట్లు నీటి వసతి అన్ని అంశాలు వేసవి కాలం కావడంతో అనుకూలంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో గిరిబాబు గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ పాల్గొన్నారు.


ఐదు శాతం రిబేట్ పై 4.97కోట్ల ఇంటి పన్ను వసూలు

నవతెలంగాణ-సూర్యాపేట

2024-2025 ఆర్థిక సంవత్సరము ఇంటిపన్ను ఏప్రిల్ 30 లోపు చెల్లించిన వారికీ పన్ను పై 5% రిబేట్ ఇవ్వడం ద్వారా రూ 4 కోట్ల 97 లక్షలు ఇంటిపన్ను వసూలు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.పట్టణంలో ఏప్రిల్ నెల 1 నుండీ 30 వరకు 8079 గృహాల నుండి పన్ను వసూలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత 2023-2024 ఆర్థిక సంవత్సరం 5% రిబేట్ పై గృహ యజమానుల నుండి 4 కోట్ల 42 లక్షలు వసూలు చేశారని కాగా ఈసారి అదనంగా రూ 55.00 లక్షలు వసూలు చేయడం జరిగిందని తెలిపారు.గృహ యజమానులలో ఆవైర్ నెస్ రావడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం అభినందనియం అన్నారు.పన్నుల వసూలు కు కృషి చేసిన బిల్ కలెక్టర్లను రెవిన్యూ సిబ్బందిని ఆయన అభినందించారు. ఇంకా ఇంటిపన్ను బకాయి గల వారు వెంటనే పన్ను చెల్లించాలని లేనిచో నూటికి రూ 2/- ల చొప్పున అపరాధ రుసుము చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు.

ఇన్చార్జ్ ఎంపీడీఓగా దారా శ్రీనివాస్

నవతెలంగాణ-నాగారం



మండల పరిషత్ కార్యా లయంలో ఇన్చార్జ్ ఎంపీడీవోగా ఎంపిఓ దార శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న జి శోభారాణి పదవి విరమణ పొందడంతో ఆయనకు పూర్తి అదనపు బాధ్యతను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా అన్నయ్య ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

రేపు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల సమావేశం

నవతెలంగాణ-హుజూర్నగర్

రేపు (3న) కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గల సీపీఐ సమావేశం హుజూర్నగర్లో జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లావుల రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ దేవరం మల్లేశ్వరి పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు కే సూర్యనారాయణ జక్కుల రమేష్ దొంత గాని సత్యనారాయణ జక్కుల శ్రీనివాస్ కందుల వెంకటేశ్వర్లు ఎల్లావుల ఉమా సుందరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీకి సన్‌స్ట్రోక్ కిట్టు అందజేత



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డికి సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎండ దెబ్బ తగలకుండా సన్ స్ట్రోక్ కిట్టును బుధవారం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండ దెబ్బ తగలకుండా సన్ స్ట్రోక్ కిట్టును అందజేస్తామని తెలిపారు.

ఎలిమినేటి మాధవ రెడ్డి జయంతి వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎలిమినేటి మాధవ రెడ్డి జయంతి సందర్భంగా దండు మల్కాపురం గ్రామంలో ఎలిమినేటి మాధవ రెడ్డి చిత్రపటానికి బుధవారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్‌లు నివాళులు అర్పించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి అభిమానులు దేప నాగేష్,బుర్ర అయోధ్య గౌడ్, బుర్ర ముత్యాలు గౌడ్, సందగళ్ల శేఖర్,పబ్బు శ్రీనివాస్, ఎండీ సాధిక్, సిలువేరు భిక్షపతి, చామట్ల రాంబాబు, బుర్ర విజయ్, చందుపట్ల సాయినేత, గుండ్ల లింగస్వామి, సత్యబోయిన మల్లేష్, అప్పిస్ లింగస్వామి, బాతరాజు శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓ పక్క ధనబలం.. మరోపక్క ప్రజాబలం

- సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు మరోపక్క ప్రజాబలంతో వస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ప్రజలు సీపీఐ(ఎం) ఎర్రజెండాను ఎగరవేస్తారని సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలుష్యం కొరత నుండి గ్రామాలను కాపాడుకోవాలంటే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని అన్నారు. 10 ఏండ్లుగా బీజేపీ ప్రభుత్వం ఆలయాలు, మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి కులాలు,



మతాలు పేరుతో రాజకీయాలు చేస్తున్నారు తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగాయని, రాజ్యాంగ సంస్థలే ఆయుధాలుగా రాజకీయ దాడులు చేస్తున్నారని రాజ్యాంగాన్ని రద్దు చేసే విధంగా చూస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వ సంస్థలను సామాజిక న్యాయాన్ని రిజర్వేషన్లను నిలబెట్టుకోవాలంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవకాశం కోసం రాజకీయాలు కొనసాగిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, కో ఆప్షన్ ఎస్.కె మదర్, మండల కమిటీ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పంతంగి గ్రామ శాఖ కార్యదర్శి అంతటి అశోక్, రత్నం శ్రీకాంత్, సిద్ధ గోని శ్రీకాంత్, నాయకులు గుడ్డేటి నరసింహ, మీసాల లింగయ్య, కడగంచి రాజేష్, నందగిరి వెంకటేష్, నక్క లింగస్వామి, చీరక అలివేలు, బోయ బాల నరసింహ, బర్రె రాజు పెరియార్, రోడ్డ శివకుమార్, సుక్క శ్రీకాంత్, రొడ్డ భగత్ సింగ్, సుక్క రమేష్, చేకూరి రమేష్ పాల్గొన్నారు.

పోలింగ్ విధులపై అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-భువనగిరి

పోలింగ్ విధులపై ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా భువనగిరి ఆలేరు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 1,336 మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బుధవారం రాయగిరి విద్యాజ్యోతి హై స్కూలులో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై నిర్వహిస్తున్న రెండవ విడుత శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో వారి పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఈవీఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఫామ్ 17-సి లో పోలింగ్ వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-ఎ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్ పవర్ మానేజ్మెంట్ నోడల్ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారి కే. నారాయణ్ రెడ్డి ఉన్నారు.

వాడవాడలా మేడే ఉత్సవాలు

- 138వ మేడే స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని ఓడిద్దాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

138వ మేడేను పురస్కరించుకొని జిల్లాలో వాడవాడలా జెండాలను ఎగురవేశారు. మేడే స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని దేశంలో అధికారంలో రాకుండా ఓడించి కార్మిక చట్టాలను, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో మేడే సందర్భంగా జిల్లా కార్యాలయ భవనంపై జెండాను నర్సింహ ఎగురవేసి మాట్లాడారు. నిరంతరం ప్రజల పక్షాన, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కోసం పోరాటం చేస్తానన్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల, పేద మధ్యతరగతి ప్రజల మీద దాడులు పెరిగి ప్రజల మీద అనేక భారాలు మోపే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం



భువనగిరి

రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం మండల పట్టణ నాయకులు పల్లెర్ల అంజయ్య, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, అంజయ్య, నరేష్, ఉదయ్, పాల్గొన్నారు. అలాగే హనుమాన్‌వాడలో భువనగిరి సినిమానువాడలో సీపీఐ(ఎం) శాఖా కార్యదర్శి బర్ల వెంకటేశం ఎర్రజెండను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలుపుల వివేకానంద, వడ్డే కృష్ణ, పల్లెర్ల గంగయ్య, నరాల నరసింహ పాల్గొన్నారు.

న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో..

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణములో సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత మేడే సందర్భంగా కోర్టు ప్రాంగణములో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. అనంతరం భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్, ప్రభుత్వ న్యాయవాది నాగారం అంజయ్య, డిప్యూటీ న్యాయ సహాయ న్యాయవాది జి. శంకర్ మాట్లాడారు. కార్యాక్రమములో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్. జైపాల్, సహాయ ప్రభుత్వ న్యాయవాది బి. కేశవ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

అలాగే మిషన్ భగీరథ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మేడే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఎర్రజెండను ఎగురవేసి మాట్లాడారు. ఈ



భువనగిరి

కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మల్లేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు, నాయకులు అశోక్ ఉపేందర్ మహేష్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్: మేడేను పురస్కరించుకొని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ఆధ్వర్యంలో బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ తారకరామా నగర్, బంజారా హిల్స్, ఎల్బీనగర్, రాంనగర్, బహార్ పేట్, హౌసింగ్ బోర్డ్ కాలనీ శాఖలలో జెండా ఆవిష్కరణలు చేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు హక్కుల పై దాడి పెరిగిందనిన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ,పట్టణ కార్యవర్గ సభ్యులు గద్దె నరసింహ ,గంధ మాతయ్య,వనం రాజు, బందెల ఎల్లయ్య, దండుగిరి, కల్లూరు నాగమణి, వల్లాస్ అంజయ్య, చింతల సత్యనారాయణ, కొత్త లక్ష్మయ్య శేషగిరిరావు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



భువనగిరి అర్బన్

చింతల శివ , లావుడియా రాజు ,బూస కృష్ణ దండు పద్మారావు, దండు యాదగిరి ఆడెపు గిరి ,దండు బాలమణి ,నీలం పెంటయ్య పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. బుధవారం మేడే సందర్భంగా భువనగిరి పట్టణంలో సిఐటియుకు అనుబంధంగా ఉన్న భవనిర్మాణరంగం, హమాలి తోపుడు బండ్లు, ఇండస్ట్రీ ఏరియా, ఇండియన్ గ్యాస్ యూనియన్ల జెండా ఆవిష్కరణలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, నాయకులు గిరి నరసింహ, రవి ఐలయ్య ,సామి, కొమరయ్య ,శీను,లక్ష్మయ్య వెంకటేష్ పాల్గొన్నారు.

స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద జై బీమ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడేను యూనియన్ అధ్యక్షులు పరమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో గూడ నర్సింహా, కుమ్మ జగదీశ్, ఎలవర్తి, శ్రీనివాస్, రాజు, నవీన్, బాలు, మజీద్, మోసిన్, ఉపల్లయ్య, అనిమల్ల ఆంజనేయులు, నరేష్, రాజేష్, లక్ష్మణ్ పాల్గున్నారు.

యాదగిరిగుట్ట: మేడేను పురస్కరించుకొని పట్టణంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం నిర్వహించారు. వికలాంగుల కాలనీ సమీపంలోని పాత గుట్ట రోడ్లో ఉన్న సీపీఐ(ఎం) జెండాను పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి నాయకులు షేక్ ఉస్మాన్ షరీఫ్ బండ్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి నల్ల మల్లయ్య కానుగంటి రామచందర్ కానుగంటి రాంబాయి పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్

రాజాపేట: మేడే వేడుకలను ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రాజాపేట, మల్లా పురం, చిన్న గౌరాయపల్లి గ్రామాలలో మేడేను జయప్రదం చేయాలని కార్మికులను కోరుతూ పోస్టర్‌లను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం,హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాటూరి లాలయ్య, బుగ్గ నర్సింహులు, బరిగ మదార్, గజం కిష్టయ్య, భూషోళ్ళ కృష్ణ, ఉడుత మల్లేష్, కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి,బత్తెం మధు, చినోళ్ళ స్వామి, ఆరే భిక్షపతి, ఎమ్మ బాలరాజు,కాకల్ల మల్లేష్,ఎట్టిగోకుల రంజిత్, బుగ్గ కొమురయ్య, బౌకని బిక్ష పతి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని బొందుగుల, రఘునాథపురం, పొట్టి మర్రి, కాల్వపల్లి, బసంతపురం, రాజాపేటలలో సీపీఐఎం సిఐటియూ జెండాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి నాయకులు రాజ్యం సిద్ధి లింగం పల్లె మల్లేశం, పుట్ట అశోక్ ,రాయబోయిన ఆంజనేయులు, బల్ల శ్రీశైలం ,నాగరాజు, బిక్షపతి, స్వామి ,చిన్న బాలమల్లు, బొచ్చు కనకయ్య ఇంజ. శ్రీశైలం ,నరేష్, ఉప్పలయ్య, మధు దితరులు పాల్గొన్నారు.

మేడే సందర్భంగా మండలంలోని బొందుగుల, రఘునాథపురం, పొట్టి మర్రి, కాల్వపల్లి, బాసంతపురం,



రాజాపేట

రాజాపేటలలో సీపీఐ(ఎం), సీఐటీయూ జెండాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, నాయకులు రాజ్యం సిద్ది లింగం, పల్లె మల్లేశం, పుట్ట అశోక్, రాయబోయిన ఆంజనేయులు, బల్ల శ్రీశైలం, నాగరాజు, బిక్షపతి, స్వామి, చిన్న బాలమల్లు, బొచ్చు కనకయ్య ఇంజ శ్రీశైలం, నరేష్ ఉప్పలయ్య మధు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలంలో సీపీఐ(ఎం), సిపిఐ, సీఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం)మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణ, కొంగరి మారయ్య, నాయకులు రజినీకాంత్, శీలం వీరబాబు, చింతల రమేష్, .టి కళ్యాణ్, బొడ్డుపల్లి లాలయ్య, గంగాదేవి బిక్షపతి, బొంగు ముకేషు, వలిగొండ యాదయ్య, సిపిఐ నాయకులు దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య,



సంస్థాన్‌నారాయణపురం

బచ్చనగోని గాలయ్య, ముత్యాల అంజయ్య, పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, నల్లవెల్లి ముత్యాలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: మండలంలోని గోలనుకొండ, శర్బన పురం గ్రామాలలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, బుగ్గ నవీన్, సంఘీ రాజు, మధ్యబోయిన ఉప్పలయ్య బోడ హనుమంతు, బోడ భాగ్య, చిట్యాల సుధాకర్, రవి, ఉప్పలయ్య, బాకీ రాములు, బాలరాజు, నరసయ్య ఉపేంద్ర, జానీ, స్వామి, చిరంజీవి,, మధు, రవి, సిద్దులు, ఎల్లయ్య, చంద్రయ్య, మహేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అలాగే బస్టాండ్ వద్దనున్న సీపీఐ(ఎం) జెండాను జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే సిఐటియు జెండాను సిఐటియు పట్టణ కార్యదర్శి మోరిగాడి రమేష్ ఆవిష్కరించారు. బజారు హమాలి కార్మిక సంఘం జెండాను అంగిరేకుల సత్యనారాయణ ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ హమాలి సంఘం జెండాను పేర బోయిన కృష్ణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సిపిఎం నాయకులు ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు ,మోరిగాడి మహేష్, వడ్డెమాను విప్లవ్, మద్దెల కుమార్, చెక్క పరశు రాములు, మాదాని నవీన్, గజ్జల నరసింహులు, చింతల నాగరాజు, మొగిలిపాక కృష్ణ పాల్గొన్నారు.

కొలనుపాక, టంగుటూరు గ్రామలలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో హమాలీ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్, ట్రాలీ ఆటో డ్రైవర్, తాపీ, పెయింటర్స్ యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొలను పాక అమాలిన సంఘం అధ్యక్షులు గుండె బాల నరసయ్య, నాయకులు గంధమల బాలరాజు, సంఘం నాయకులు గంధ మల్ల బలరాం, ఎర్రబెల్లి అయిలయ్య, చింట్, టంగుటూరు అమాలి సంఘం నాయకులు బోడా వెంకటేష్, వడ్డేపల్లి బాలరాజు ,భూ పెళ్లి ఉప్పలి, జూకంటి స్వామి, మారు జోడు కుమారు, ఇకిరిసిద్దులు, ఇక్కిరి బీరయ్య, పెయింటర్ యూనియన్ నాయకులు నల్ల నర్సింగరావు, తాపీ యూనియన్ నాయకులు కలపు చంద్రయ్య, నరసింహులు ,నమల జాంగిర్, నమిల ఐలయ్య పాల్గొనగా, సంఘీభావంగా టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మామిడాల సోమయ్య, మామిడాల



ఆలేర్‌టౌన్

బాల మల్లేష్, కోల సోములు, కొత్తపేట విరమలు, ఇక్కిరి సహదేవు, నేరేడు స్వామి, పంజల మురళి, కోళ క్రాంతి, మామిడాల ప్రవీణ్ పాల్గొన్నారు. ఆలేరు పట్టణంలో లైట్ మోటార్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైటు మోటార్స్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గోరంట్ల రాజు, గౌరవ అధ్యక్షులు పాములపర్తి రామచంద్రారెడ్డి, ఎండి జాని, రామచంద్ర, అంకుష్, రాజు, అంజిరెడ్డి, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.

మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఉపాధి కూలీ కార్మికులతో కలిసి సిపిఐఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడారు. కార్యక్రమంలో బిక్షపతి, శంకరయ్య, పార్వతమ్మ, జుకంటి రూప, దీప , చెక్కిల నాగులు, గౌరమ్మ, అంజమ్మ, చకీల శ్రీను, విరసారపు చంద్రయ్య, వెంకటమ్మ, రేణ, తిరుమల పాల్గొన్నారు.

మండనపల్లి, కొల్లూరు, సాయి గూడెం గ్రామాలలో టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్, హమాలీ, భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడేను పెద్ద ఎత్తున జరిపారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టు యు రాష్ట్ర కార్యదర్శి ఆర్ జనార్ధన్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టాటా ఎసి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎగ్గిడి ఉప్పలయ్య, బిట్కూరి సమ్మేశ్వర్, కోరుటూరి రమేష్, సాప్పోజు కృష్ణ, కె. రాఘవ రెడ్డి, కొరుటూరు సమ్మేశ్వర్, ఖమ్మంపెల్లి శివకుమార్, ఆకులస్వామి, మారగని మధు, కుంభంపల్లి శేఖర్, పేరపు శ్రీదర్, గజరాజు శేఖర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు గుండు బిక్ష పతి, ములుగోజు నర్సింహా చారి, మారబోయిన పరుశురాం, కడకంచి సోములు, నోముల వెంకటేష్, ఆలేటి వెంకటేష్, కుండే కుమార్, గ్యాదపాక శ్రీనివాస్,కావడి వెంకటేష్, ఆగులు,మధు,శేఖర్, కట్కూరి రాజు,స్వామి, రాములు, కృష్ణ, యాదగిరి,నరేష్, బిక్ష పతి, ముద్దేపాక శేఖర్, ఆలేటి అంజయ్య, ఊదరి ఉప్పలయ్య, ముద్దేపాక లింగయ్య,నాగరాజు,మురళీ, బొడ్డు జహంగీర్, గంగదారి మహేందర్,బొడ్డు సిద్దులు, దార యాదగిరి, తమ్మిడి రమేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: మేడే ఉత్సవాలను ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో బుధవారం హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లేబర్ సెల్ ఛైర్మన్, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.ప్రకాశ్‌గౌడ్ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకులు ఎ.ఉపేందర్‌రెడ్డి, అంజిరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్‌రెడ్డి, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

అలాగే మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనం ముందు ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, చెన్నగోని అంజయ్యగౌడ్, ఉబ్బు వెంకటయ్య, గుండు మల్లయ్యగౌడ్, సందగల్ల సతీశ్‌గౌడ్, ఎస్‌కె.బడెసాహెబ్, ఎమ్‌డి.రఫీ, ఆవుల యేసు, పల్చం సత్యం, శ్రీను, ఎమ్‌డి.వసీమ్, మల్కాపురం నర్సింహా, దేప నరేశ్ పాల్గొన్నారు.

అలాగే మున్సిపల్ కేంద్రంలో సీపీఐ(ఎం), సీఐటీయు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోని ఆ పార్టీ పట్టణ కార్యాలయం ముందు గోశిక స్వామి జెండావిష్కరించారు. భవన నిర్మాణ కార్మికసంఘం ముందు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, పార్టీ మున్సిపల్



చౌటుప్పల్

ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, నర్సింహా, కలకుంట్ల శివకుమార్, గోశిక కరుణాకర్, ఉష్కాగుల శ్రీను, గుణమోని రాములు, ఎమ్‌డి.ఖయ్యుమ్, నెల్లికంటి నర్సింహా, లోకమోని మల్లేశ్, బొమ్మకంటి కృష్ణ, పల్చం ఉత్తరయ్య, ఊదరి గాలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

మోటకొండూరు: సీపీఐ(ఎం), సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, కొల్లురు ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల సెంటర్లో మేడే జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం మార్కెట్ యార్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలీ సంఘం అధ్యక్షులు బందెల పోశయ్య మొగిలి పాక నరసింహ మామిడాల కనకయ్య జంగవెల్లి శ్రీను భోగ రమేష్ చీరాల ఉపేందర్ సిహెచ్ రామన్ చెరుకు అనిల్ వడ్డెబోయిన మహేందర్ బొట్ల హరికుమార్ బొట్ల తిరుమల్ కొల్లూరు ఐలయ్య బొడ్డు భాస్కర్ వంగపల్లి ఉప్పలయ్య ఎండి హైలీ కొల్లూరు లక్ష్మణ్ వంగపల్లి భాస్కర్ నకిరేతరసిద్దులు గజరాజు ఉప్పలయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మేడేని పురస్కరించుకొని మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం పలు సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సిఐటియు మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగా నరసయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండుగోని రామచంద్రు, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు ఎస్కే శ్రీను, ఆధ్వర్యంలో జెండా ఏగురావేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, రైస్ మిల్ అధ్యక్షులు దొండ నాగరాజు, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కర్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కూరేళ్ల నర్సింహ, సిపిఎం పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మేడేను పురస్కరించుకొని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం, పెద్దకందుకూరు ప్రీమియర్ కంపెనీ, యాదగిరిగుట్ట పట్టణంలోని కొబ్బరికాయ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడే అమరవీరుల సాధించిన ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ స్వతంత్రానికి పూర్వం నుండి కార్మిక వర్గం పోరాట సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 12 గంటలు పనిచేయాలని కార్పొరేట్ యజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని మోదీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ నరసింహులు, సిఐటియు జిల్లా



రామన్నపేట

నాయకులు బబ్బూరి పోశెట్టి జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బూర్ సత్యనారాయణ, ప్రీమియర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఉప్పాల గణేష్, నాయకులు చెక్క రమేష్, వెంకటయ్య, నగేష్, స్వామి, ఐలయ్య, రైతు సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, నాయకులు షరీఫ్ హమాలీ యూనియన్ అధ్యక్షులు కంబాలస్వామి, నగేష్, రమేష్, వెంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: సిఐటియు, సిపిఐ(ఎం), ఏఐటియుసి, సిపిఐ పార్టీల అనుబంధా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని ఆనంద్, గాదె నరేందర్, గొరిగె సోములు, కందుల హనుమంతు, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, బోగ సహదవ్, పాల్వంచ లక్ష్మిపిట్టల శ్రీనివాస్, ఆముద ఆంజనేయులు, పాల్వంచ శంకర్, ఎర్ర కాటమయ్య, మెట్టు శ్రవణ్ కుమార్, గొరిగే నరసింహ, శివరాత్రి సమ్మయ్య, పెండెం నరసింహ, నంగునూరు యాదయ్య, పరస సుదర్శన్, బలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతు, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, కూనూరు లక్ష్మణ్, గొరిగ శంకరయ్య, సింగం మల్లేశం, కందుకూరి దుర్యోధన, సింగం రమేష్, ఏనుతల రమేష్, రచ్చ యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ ములకలపల్లి మాదాపూర్ దత్తాయపల్లి తుర్కపల్లి మండల కేంద్రంలో జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడారు. మండల కేంద్రంలో పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య ఆటో యూనియన్ సిఐటియు జెండాను పల్లె వెంకటేశం పెయింటర్ యూనియన్ జెండాను మేడిపల్లి రాజు కొండాపురం లో సిపిఎం జెండాను తూటి వెంకటేశం ములకలపల్లి లో



తుర్కపల్లి

సిపిఎం జెండాను గుండెబోయిన వెంకటేశం మాదాపురం లో సిపిఎం జెండాను కడియాల నాగులు సిఐటియు జెండాను దేవరకొండ రాజు దత్తాయపల్లిలో సిపిఎం జెండా దార్ల దుర్గయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గడ్డమీది నరసింహ సిల్వర్ పెంటయ్య దొనకొండ రాజు కోట నాగరాజు ఎర్ర రాములమ్మ ఊట్కూరి సంతోష్ గౌడ్ కొమ్ము ఎల్లేష్ గొలుసుల రాములు పాముల మల్లేష్ బోయిని సత్తయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్యర్ల పున్నమ్మ ,నాగరాజు, నరసమ్మ ,ఎల్లయ్య లక్ష్మయ్య, బిక్షపతి, భారతమ్మ ,స్వామి, రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ జనగామ నియోజకవర్గంలో పర్యటన వివరాలు

మర్రి ముచ్చాల.	- ఉదయం 7:30
అయినాపూర్	- ఉదయం 9:30
చేర్యాల టౌన్	- ఉదయం 11:00
ముస్త్యాల	- సాయంత్రం 6:00

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మే 02. 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పైల్ల ఎర్ర లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కంది కంటి ఎల్లమ్మ, రాచ మల్ల కృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు. తక్షణ ఖర్చుల నిమిత్తం ఇరువురికి రూ.5000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ గుడ్డేటి సైదులు, నాయకులు పెరుమాల నాగయ్య, బుల్లెడ్డు లక్ష్మయ్య, గాదరి రాఘవులు, కందికంటి లింగయ్య, పైళ్ళ భిక్షం, కందికంటి రమేష్, డాక్టర్ సైదులు, చింతల సైదులు, కందికంటి శ్రీను, పిచ్చయ్య, ఎల్లయ్య రాజమళ్ళ జానయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చ మల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఆలేరు పట్టణంలో 181 బూతులో4 వార్డులో గడపగడప ప్రచారంలో, హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ , సి నియర్ నాయకులు శేషగిరిరావు, ఆలేరు టౌన్ కాంగ్రెస్ మత్స్యశాఖ అధ్యక్షుడు బరిగే శ్రీనివాస్ ,వెంకట శివ, రఘురాం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

హోరెత్తుతున్న ప్రచారం

- అగ్రనేతల పర్యటనలు ఖరారు
- ప్రచారానికి 10 రోజులే గడువు
- వేడెక్కనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా

నవతెలంగాణ-సూర్యాపేట

లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ముగియడంతో అభ్యర్థులంతా ఇక ప్రచారపర్వంపై దృష్టి సారించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్గొండ, భువనగిరి పార్లమెంట్ పరిధిలో నామినేషన్ల ఘట్టం ముగియడంతో పాటు వాటి పరిశీలన కూడా పూర్తయ్యింది.ఈ క్రమంలో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 56 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఇందులో 25 నామినేషన్లను అధికారులు వివిధ కారణాలచేత తిరస్కరించారు.తొమ్మిది మంది ఉపసంహరించుకోగా 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో 61 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో 10 నామినేషన్లను అధికారులు తిరస్కరించారు.12 మంది ఉపసంహరించుకోగా 39 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో పాటు నామినేషన్ల పరిశీలన అనంతరం అధికారులు బరిలో ఉన్న వారిని ప్రకటించారు. ఈ క్రమంలో మే 13 ఎన్నికలు జరుగుతున్నందున సమయం అతి తక్కువగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రచారంలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు అగ్ర నాయకులను ప్రచారానికి ఆహ్వానిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు అగ్ర నేతలను సైతం రంగంలోకి దించేందుకు వివిధ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ప్రధానంగా రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రంగా రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండడంతో ప్రధాన పార్టీల నేతలంతా ఇక్కడి లోక్ సభ స్థానాలపై దృష్టిసారించారు. సాధ్యమైనంత త్వరగా రెండు పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రచారం చేయడానికి గాను రూట్ మ్యాప్ లను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అభ్యర్థుల తరఫున ప్రచారం చేసేందుకు గాను ప్రధాన పార్టీలు అగ్రనేతలను తీసుకురానున్నారు. పార్టీలోని నాయకులు ఇందుకు అనుగుణంగా కార్యక్రమాల రూపకల్పనలతో బిజీ బిజీగా ఉన్నారు.



ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్,బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీజేపీలు ప్రచార ఘట్టానికి తెరలేపుతున్నారు. ఇదిలా ఉండగా నల్గొండ పార్లమెంటు పరిధిలో మాత్రం కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే ద్విముఖ పోటీ ఉండే అవకాశం ఉంది.ౌఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పునరావృతం చేసేందుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు రఘువీర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి ల విజయం కోసం శ్రమిస్తున్నారు.ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థులను వెంటతీసుకుని సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అదేవిధంగా లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటి భారీ మెజార్టీ మెజార్టీ సాధించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ వ్యూహం రచిస్తోంది.ఇక ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకైక ఎమ్మెల్యే మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి నల్గొండ , భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు కృష్ణారెడ్డి, మల్లేష్ లను గెలిపించుకొని ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ జెండాను రెపరెపలాడించి తిరిగి కంచుకోటను స్వాధీనం చేసుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. ఇదిలా ఉండగా సీపీఐఎం మాత్రం భువనగిరి పార్లమెంట్ పరిధిలో సంప్రదాయ ఓటుతో పాటు అవకాశవాద,అవినీతి బీఆర్ఎస్, కాంగ్రెస్, మతోన్మాద బీజేపీ అభ్యర్థులను ఓడించి ప్రజల గొంతుకైనా సీపీఐ ఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ వినూత్న శైలితో ప్రచార ఘట్టాన్ని ప్రారంభించింది.ఇందుకు గాను కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి తదితర నాయకులు పార్టీ అభ్యర్థి జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ పార్లమెంట్ పరిధిలో అగ్రనేతలతో భారీ బహిరంగ సభలు,రోడ్‌షోల నిర్వహణకు సమాయత్తం చేస్తున్నారు.ఇక కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం ప్రియాంకగాంధీని తీసుకొచ్చేందుకు మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారు.అదేవిధంగా భువనగిరి అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం మే 5 వ తేదీన రాహుల్‌గాంధీతో సభను ఏర్పాటు చేస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కృష్ణారెడ్డి గెలుపుకోసం ఇప్పటికే ఒక మారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిర్యాలగూడ,నార్యాపేటలలో బస్సుయాత్ర చేపట్టిన విషయం తెల్సిందే.అదేవిధంగా భువనగిరి అభ్యర్థి మల్లేష్ గెలుపును కాంక్షిస్తూ కేసీఆర్ బస్సుయాత్ర ద్వారా ప్రచారం చేపట్టిన విషయం తెల్సిందే. ఇక వీరి గెలుపు బాధ్యతలను మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి భుజానికెత్తుకొని ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్నారు. త్వరలోనే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులతో రోడ్ షోలు నిర్వహించనున్నారు.అదేవిధంగా బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపే లక్ష్యంగా మోడీ లేక అమిత్‌షాలతో సభ ఏర్పాటు చేయడానికి ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది.నల్గొండ బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి కూడా పార్లమెంట్ పరిధిలోని ఆపార్టీ నాయకుల మద్దతు పొందుతున్నారు.ఇక ప్రచారానికి 10 రోజులు మాత్రమే గడువు ఉండడంతో అభ్యర్థులు వీలైనంత వరకు తమ తమ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.అదేవిధంగా అగ్ర నేతలతో రోడ్‌షోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రకంగా ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం అగ్రనాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లాప్రచారంలో భాగంగా సభలు, రోడ్ షోలకు హాజరుకానున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పాలిట్రిక్స్ మరింతగా హీటెక్కనున్నాయి.

కాంగ్రెస్‌తోనే తుంగతుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యం

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ పార్టీతోనే తుంగతుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి సాధ్యమని,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను అన్ని విధాల ఆదుకుంటుందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ లు భారీ ర్యాలీతో ప్రారంభమై చౌరస్తాలో కార్నర్ మీటింగ్ సభలో మాట్లాడారుఈ



మేరకు వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమగీతం పాడారని,తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే రాష్ట్ర బడ్జెట్ మింగేసిందని అన్నారు.కెసిఆర్ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు తప్ప ఎవరు బాగుపడలేదని, నాడు కిరాయి ఇంట్లో ఉన్న మంత్రి నేడు వేల కోట్లు ఎలా సంపాదించాడని ప్రశ్నించారు. కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు,,పీసీసీ మెంబర్ గుడిపాటి నరసయ్య ,టిపిసిసి జనరల్ సెక్రెటరీ బాలలక్ష్మి ,మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ రాహుల్, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి,పెద్దబోయిన అజయ్ కుమార్ ,సర్పంచ్ల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి,పట్టణ అధ్యక్షుడు రాంబాబు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయండి

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. బుధవారం పట్టణంలోని 17వ వార్డుకు చెందిన యూత్ నాయకులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొండ బాలయ్య మృతికి సంతాపం

మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు చెందిన కొండ బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-చండూరు

పదవ తరగతి ఫలితాల్లో మున్సిపాలిటీలోఓని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్టేట్ మొదటి ర్యాంక్, స్టేట్ రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శాలువాలు కప్పి, మెమొంటోళ్లను అందించి ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో 10/10 జీపిఎ సాధించిన ఐదుగురు విద్యార్థులు పాలకూరి ధృవిత, కారింగు నిఖిల్ కుమార్, మేకల చందన, వట్టి రక్షిత, బోడ శ్రీవిద్య 9.8/10 జీపిఎ సాధించిన సయ్యద్ అయేషా అంజూం, మురారి శెట్టి శ్రీ తేజస్విని, గంజి అనూష, గొంది ప్రవంతి, భూతరాజు చంద్రస్మిత, ముంజంపల్లి చరణ్ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతూ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యధిక మంది విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం మునుగోడు నియోజకవర్గానికి గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, ఏ ఎస్ ఎన్ మూర్తి, బంధనాదం సురేష్, దోటి వెంకన్న, అనంత చంద్రశేఖర్, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

భానుడి భగభగలతో ప్రజల ఉక్కిరిబిక్కిరి

ఆలేరుటౌన్ :భానుడి భగభగలతో మండలంలోని ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం పది దాటిందంటే తీవ్రమైన వేడితో ఎండ దంచి కొడుతుండడంతో రోడ్డు వైపు రావాలంటేనే జంకుతున్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు సైతం ఒకవైపు వేడి గాలి, తీవ్రమైన ఎండ కొడుతుండడంతో, ఉకిరి, బిక్కిరి అవుతున్నామని ప్రయాణం చేయలేకపోతున్నామని చెబుతున్నారు. ఎండ తీవ్రత పెరగడంతో రోడ్లు చాలా చాలా కాలుతున్నాయి. ద్విచక్ర వాహనాలు ఆటోలలో వెళ్లే వారికి రోడ్డు వేడి ముఖానికి తగులుతుండడంతో అప, సోపాల గురవుతున్నారు. భవన నిర్మాణ కార్మికులు,ట్రాక్టర్ కార్మికులు, ఇతర కార్మికులు ఉదయం 6 గంటల నుండి పనులు ప్రారంభించి , 11 గంటల లోపే ముగిస్తున్నారు. సాయంత్రం 4:00 నుండి తిరిగి 6 గంటల వరకు 7 గంటల వరకు పని చేసుకుంటున్నారు. దాదాపు 45 నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఎండలు మండికొడుకుతుండడంతో కూలర్ల గిరాకీ బాగా పెరిగింది. చల్లని శితల పానీయాలు త్రాగేందుకు ప్రజలు ప్రాధాన్యతనిస్తున్నారు. ఎండ వేడిమింకి ప్రజలు బయటికి రావద్దని డాక్టర్లు ప్రజలకు సూచిస్తున్నారు.

వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభంలో భాగంగా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ క్రీడలో శిక్షణ ఇస్తున్న క్రీడా శిబిరం బాధ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించరు.46 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ శిబిరము మే 1 నుండి మే 31. వరకు నిర్వహించబడుతుందని, ప్రతిరోజు ఉదయం ,సాయంకాలం నిర్వహించబడునని, పాల్గొన్న క్రీడాకారులకు జిల్లా యువజన క్రీడా శాఖ పక్షాన ప్రశంస పత్రాలు అందజేయబడనని వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని రేణిగుంట, తదితర గ్రామాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తమ గ్రామానికి కాకుండా ఇతర గ్రామాలకు రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా కలుస్తున్న వారి పైన చట్టపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం తాసిల్దార్ కి కన్జ్యూమర్ రైట్స్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో దామోదర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిబంధనలకు విరుద్ధంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ఎవరైనా చేస్తే వారిని అడ్డుకొని పోలీస్ వారికి గాని ఎమ్మార్వో సిబ్బందికి గాని తెలియపరచాలని వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణికుంట మాజీ ఎంపీటీసీ కోరేవీరయ్య ,కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల శ్రీను, పుప్పాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలి

శాలిగౌరారం:మండలలోని మాదారం గ్రామంలోని వీవీ రెడ్డి పంక్షన్ హాల్లో బుధవారం బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అయితే గొని వెంకన్నకట్ట వెంకటరెడ్డి. మామిడి సర్వయ్య గుండె శీను శేఖర్ బాబు పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నుండి అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ అలుపెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తెలంగాణ రాష్ట్ర ఐకోపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో నూతనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రధానోపాధ్యాయులు మల్లు ఉపేందర్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభలో ఆయనమాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో నమోదు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నమోదు పెంచుటకై ప్రభుత్వం, అధికారులు, సమాజం ,ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం చొరవ తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన మల్లు ఉపేందర్ రెడ్డి 38 సంవత్సరాల ఉపాధ్యాయ సర్వీస్ లో వారు విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. భవిష్యత్తులో విద్యారంగా పరిరక్షణలో తన వంతు కృషి చేయాలని సూచించారు. నూతనకల్ మండల శాఖ అధ్యక్షులు ఆర్ శ్రీను అధ్యక్షతన జరిగిన అభినందన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే యాకయ్య, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి సోమయ్య, సిఐటియు జిల్లా సహ కార్య దర్శి చెరుకు ఏకలక్ష్మి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, వి రమేష్, ఏఎస్ఓ డి జనార్ధన్, జిహెచ్ఎం కరుణాకర్ రెడ్డి ఆత్మకూరు ఎంఈఓ ధారాసింగ్ ,మల్లు కపోతమ్ రెడ్డి ,టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు సిహెచ్ రమేష్ ,డి లాలు, డి శ్రీనివాస్ చారి, యరగాని లింగయ్య, జ్యోతి , యాదగిరి,ఆర్ సత్యనారాయణ ,కరుణాకర్ రెడ్డి ఎన్ సైదా, బి రమేష్ ,ఆర్ రమేష్, శేఖర్ , సైమన్ ,మన్నె యాదగిరి, ఎస్ వి సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక పోరాటాలకు సిద్ధం కావాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

మేడే స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాలను, హక్కులను రక్షించడానికి, కార్మిక కర్షక పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయం దొడ్డి కొమరయ్య భవనంలో ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 గంటలు 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని ఈ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసు కాల్పుల్లో మరణించిన కార్మికుని రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాగా ఎగురవేశారన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు తెచ్చిందని, అవి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, , బండ శ్రీశైలం, సిహెచ్ లక్ష్మీనారాయణ, సయ్యద్ హష%శీ% పాలడుగు ప్రభావతి, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ మారగోని నగేష్, గంజి మురళీధర్, ఊట్కూరి మధు, మల్లం మహేష్ , తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పాఠశాల ప్రభంజనం

నవ తెలంగాణ-నార్కట్ పల్లి



మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు . మండల పరిధిలోని అమ్మనబోలు అక్కనపల్లి, నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో వందశాతం ఫలితాలు సాధించారు. నార్కట్ పల్లి ,ఎల్లారెడ్డిగూడెం, బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేవలం ఒక్కొక్క విద్యార్థి మాత్రమే పరీక్షలో ఫెయిల్ అయ్యారు. మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మధ్యంలో 224 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 213 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మాధ్యమంలో 45 విద్యార్థులు హాజరు కాగా 44 ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ పేర్కొన్నారు. మండల ఉత్తీర్ణత శాతం 95.54 నిలిచిందనీ చెప్పారు.. ఇందులో 9.5/10 జిపిఏ మూడు పాఠశాలల విద్యార్థులు సాధించడం జరిగినదనీ ఎం ఇందు జి.ప. ఉ.పా.బి వెల్లెంల 9.5 జి కీర్తన జి.ప. ఉ.పా అమ్మనబోలు 9.5 ఫిర్దోస్ కౌసర్ జి. ప. ఉ.పా నార్కట్ పల్లి 9.5సాధించినట్లు ప్రకటించారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. బుధవారం మండలంలోని కొత్తగూడెం, అల్లం దేవి చెరువు గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గత 35 ఏళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్న జహంగీర్ ను గెలిపించాలన్నారు. 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలన్నారు.ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గంగాదేవి బిక్షపతి, రజినీకాంత్,శీలం వీరబాబు,చింతల రమేష్, పి.కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన చూసి ఓటేయండి


- మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్

నవతెలంగాణ -భువనగిరి అర్బన్



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన చూసి ప్రజలంతా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సీతానగర్ లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్నదని 5 గ్యారెంటీల పథకాలను ప్రజాక్షేత్రంలోకి పూర్తిస్థాయిలో తీసుకుని వస్తామని తెలియజేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓట్లు వేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రముంలో సిరిపంగ నాగరాజు, ఉడత రమేష్, ఉట్కూరి భరత్ గౌడ్, చందుపట్ల విశేశ్వర్ రావ్, గోపే శివ, కూర శివ,కుర్మ సుధాకర్, ఆంజనేయులు, కూర నాగేందర్, కూర సిద్దేశ్, లోకదాస్ స్వామి, భాను, తాటికాయల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా మాధవరెడ్డి జయంతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్, మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్యలు మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాధవరెడ్డి హయాంలోనే ఈ ప్రాంతంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్కాల వెంకటేశంగౌడ్, నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్యగౌడ్, ఎడ్ల రాంరెడ్డి, గుమ్మడి అంజిరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, గోవిందాచారి, తడక కోటేశ్వర్, యాట వెంకటేశం, నూనె వెంకటేశం, ఉపేంద్రచారి, గుర్రం నర్సింహా, దేప శ్యామ్‌సుందర్, బోదుల గణేశ్, తీగుళ్ల అయిలయ్య, చెరుకు అశోక్‌గౌడ్, లింగాచారి, వీరయ్య అంజయ్య, రాజు పాల్గొన్నారు.

'పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా'



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ భార్య రజినీ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. అనతరం మాట్లాడుతూ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్మల సుధీర్ రెడ్డి, వెంకటేష్, మల్లారెడ్డి, తిమ్మాపూర్ గ్రామస్తులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మే 02. 2024 | www.navatelangana.com

శ్రీ రామలింగేశ్వర వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండలంలోని మల్లాపురంలో బుధవారం శ్రీ రామలింగేశ్వర వాటర్ ఫిల్టర్‌ను నూతన కమిటీ ఆధ్వర్యంలో మల్లాపురానికి మంచినీరు అందించాలని లక్ష్యంతో ప్రజా అభిప్రాయ కమిటీ వేసి కమిటీ ద్వారా పూజా కార్యక్రమం, ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లెపాటి బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు, గ్రామ పెద్దలు వేముల మాధవరెడ్డి, కారింగుల కిష్టయ్య, కుంచం నరసింములు, శిఖ అరవింద్, మారబోయిన బాలరాజు, పెద్దోళ్ల ఐలయ్య, ఒగ్గు కృష్ణ, ఎర్ర బాలయ్య, కొండం సత్తయ్య, గడసంతల ఆంజనేయులు, ఓరుగంటి సత్తయ్య, గడసంతల మల్లేష్, మంద కృష్ణ, శిఖశ్రీకాంత్ పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



నవతెలంగాణ-వలిగొండ

భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగినా జీవితాంతం పేదలు వ్యవసాయ కూలీల, కార్మికుల, పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజలు వ్యవసాయ కూలీలు కార్మికుల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని అన్నారు ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా సైకిల్ పై వెళ్లి రాజకీయాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప మహనీయుడని అన్నారు. పిల్లలు పుడితే తనలో స్వార్థం పెరుగుతుందనే భావనతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని తన జీవితం మొత్తం పేదల కోసం పనిచేసిన త్యాగమూర్తి అని అన్నారు స్వాతంత్ర ఉద్యమ సమయంలో బాల్యంలోనే ఉత్తేజితులై కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై దక్షిణ భారతదేశంలో సిపిఎం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని సిపిఎం మొదటి జాతీయ కార్యదర్శిగా పనిచేశారని ఎంపీ ఎమ్మెల్యేగా పార్లమెంటు,అసెంబ్లీలో చట్టసభలకు వన్నెతెచ్చిన రాజకీయ సిద్ధాంతకర్త అని అన్నారు ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమైందని ఆయన చూపిన దోపిడీ,పీడనలేని సమ సమాజం కోసం,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, కల్కురి రామచందర్, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,కవిడే సురేష్,పట్టణ కార్యదర్శి గార్దసు నర్సింహ,నాయకులు దొడ్డి భిక్షపతి, వేముల నాగరాజు,ధ్యానబోయిన యాదగిరి,వేముల లక్ష్మయ్య,పోలేపాక గణేష్,వేముల జ్యోతి బస్,జరుగుమల్ల శ్రీకాంత్, వెంకులు, పాల్గొన్నారు.

సప్పిడి చిన్న మల్లారెడ్డి స్తూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో కందాల రంగారెడ్డి ముఖ్య అనుచరుడైన సప్పిడి చిన్న మల్లారెడ్డి స్మారకార్థం బుధవారం స్థూప ఆవిష్కరణ చేశారు. నేలపట్ల గ్రామంలో సప్పిడి చిన్న మల్లారెడ్డి ఆశయ సాధన కోసం ముందుకు నడుస్తానని మనుమరాలు కామ్రేడ్ హర్షా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఫైళ్ల ఆశయ్య హాజరై మాట్లాడారు. ఎర్రజెండా పక్షాన పోరాటం చేసిన నాయకుల అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. అనంతరం ఫైళ్ల ఆశయ్య పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్ నేత మాజీ ఎంపీటీసీ బత్తుల శంకరయ్య గౌడ్ మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు నాయకులు కొండే శ్రీశైలం, సప్పిడి రాంరెడ్డి, బుట్టి కృష్ణ, గుర్రం కృష్ణ, గుర్రం ప్రమోద్ సప్పిడి మల్లారెడ్డి కుటుంబ సభ్యులు జంగారెడ్డి, సప్పిడి భాస్కర్ రెడ్డి, సప్పిడి మల్లారెడ్డి సతీమణి, కూతుర్లు మనుమలు, మనమరాలు పార్టీ కార్యకర్తలు, కళాకారులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు

కాంగ్రెస్ వినూత్న ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరిలో కాంగ్రెస్ వినూత్న ప్రచారం నిర్వహిస్తోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సందర్భంగా తెలంగాణ ప్రజలు కోరిన అభివృద్ధి ఏమిటని తెలుపుతూ ప్రశ్నలు సంధించారు. కానీ మోడీ గారు ఇచ్చింది మాత్రం గాడిది గుడ్డు అంటూ గుడ్డు ఆకారంలో బెలూన్ తయారుచేసి దానిమీద గాడిద గుడ్డు అంటూ వ్రాశారు. ఈ యొక్క ప్రచారం ముందు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆదినారాయణ కొండల్ పాల్గొన్నారు



స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో భువనగిరి పట్టణ మండల బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్కు మంచి స్పందన వస్తుందన్నారు. కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు బూత్ స్థాయిలో ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాలని కోరారు. భారీ మెజార్టీ రావడానికి కృషి చేయాలని కోరారు.



చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత

నవతెలంగాణ-మునుగోడు

భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అహర్నిశలు కష్టపడాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత కోరారు బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి నియంత పాలన కొనసాగిస్తున్న బిజెపికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఇన్చార్జి కోలన్ రాజేందర్ రెడ్డి , డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నార బయిన రవి ముదిరాజ్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , సీనియర్ నాయకులు పోలగోని సత్యం , నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి , అనంత స్వామి గౌడ్ , వివిధ గ్రామాల ఎంపీటీసీలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

టాస్కా జిల్లా అధ్యక్షునిగా రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



టాస్కా జిల్లా అధ్యక్షులుగా ఆరె రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గల టాస్కా జిల్లా కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ సభ్యులందరూ సమావేశమై ఆయన్ని ఎన్నుకున్నారు. టాస్కా జిల్లా అధ్యక్షులు గా ఉన్న నారాయణ రామచంద్ర రెడ్డి గత మాసంలో పరమపదించినందున ఆ స్థానం ఖాళీ అయినది. దీంతో ఈ అధ్యక్ష పదవికి ప్రస్తుతము ఉపాధ్యక్షులుగా పని చేస్తున్న ఆరె రామకృష్ణారెడ్డిని టాస్కా జిల్లా అధ్యక్షులుగా నియమించుటకై సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానము చేశారు. దీంతో టాస్కా జిల్లా అధ్యక్షులుగా ఆరె రామకృష్ణారెడ్డి ఎన్నికైనట్లుగా తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ ప్రకటించినది. ఈ సందర్భంగా ఆయన్ని సభ్యులందరూ కలిసి సన్మానించారు. సుమారు 40 మంది సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల విద్యాసాగర్ తెలిపారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NAKREKAL
I.A.NO. 449 OF 2019
IN
O.S.NO.143 OF 2018

Nelapatla Rajyalaxmi ...Petitioner/plaintiff
AND
Domalapally Yashodha, since died rep. by her L.Rs. and 16 others. ...Respondents/Defendants

To,
1. Gadanaboina Anjaiah S/o Achaiah, Age:50 years, occu: Agri culture,R/o. Muthyalamma gudem, (v) Kattangur mandal, Nalgonda district. **R/Proposed D.No.11**
2. Pagilla Renuka W/o Venkatesh, Age: 27 years, occu: house hold, R/o Nomula, (v) Nakrekal mandal, Nalgonda district. **R/Pro D.No.11**
3. Vangala Ranga Reddy S/o Achi Reddy, Age: 53 years, occu: Agriculture R/o Marruru, (v) Nakrekal mandal, Nalgonda district. **R/Pro D.No-12**
4. Vadapally Dinesh S/o Chandraiah, Age: 41 years, occu: Private Job,R/o H.No. 60/33, Sai Darshini Society, Kamaraj Nagar, Chitra Hotel, East Mumbai, Maharashtra State. **R/proposed D.No-13**
5. Vadapally Umesh S/o Chandraiah, Age: 33 years, occu: private job,R/o H.No. 60/33, Sai Darshini Society, Kamaraj Nagar, Chitra Hotel, East Mumbai, Maharashtra, State. **R/proposed D/No-15**
6. Beragoni Srinivas S/o Veeraiah, Age: 37 years, occu: private job, R/o D-17, CCC Township, village of Manchiryala mandal, Manchirayala district. **R/proposed D.No.16.**

Take Notice, that the above named petitioner/plaintiff filed that above I.A. in the above suit for partition suit properties, against you and others and the said case is stood posted on 10-04-2024, for your appearance in the above case and you are hereby directed to appear in person or through advocate duly instructed before the Hon'ble Junior Civil Judge Court, Nakrekal, on 02-05-2024, at 10-30. A.M.,without fail, if you failed to appear, the matter will be decided against you as per law.

// By the Order of the Court //
PAGADALA MADAN MOHAN
ADVOCATE,NAKREKAL.
Cell.9494658079.

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మిర్యాలగూడ పట్టణము
O.S.No.03 OF 2020

మధ్య:
మాశెట్టి శ్రీలత ....వాది
మరియు
1. వెంకటదుర్గా రైస్ ఇండస్ట్రీస్, నల్లగొండ రోడ్, అన్నపరెడ్డిగూడెం, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా. దాని మేనేజింగ్ పార్ట్నర్ ఎన్.వెంకటయ్య
2. నక్కా వెంకటయ్య మరణించినందున వారసులు నెం.03-05
3. నక్క అనంత
4. నక్క సుధీర్
5. నక్క ప్రజా ....ప్రతివాదులు

టూ,
1. వెంకటదుర్గా రైస్ ఇండస్ట్రీస్, నల్లగొండ రోడ్, అన్నపరెడ్డిగూడెం, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా. దాని మేనేజింగ్ పార్ట్నర్ ఎన్.వెంకటయ్య ద్వారా ప్రతినిధి
2. నక్కా వెంకటయ్య మరణించినప్పటి నుండి అతని చట్టపరమైన వారసులు నెం.3-5
3. నక్క అనంత భర్త: చివరి వెంకటయ్య, వయస్సు:62 సంవత్సరాలు, Occ: బిజినెస్ అండ్ హోమ్ మేకర్, R/o.H.No.MIG-II-182, హౌసింగ్‌బోర్డు కాలనీ, మిర్యాలగూడ,నల్లగొండ జిల్లా.
4. నక్క సుధీర్ తండ్రి: చివరి వెంకటయ్య, వయస్సు సుమారు 44 సంవత్సరాలు, Occ: ప్రైవేట్ ఉద్యోగం.
5. నక్క ప్రజా తండ్రి: చివరి వెంకటయ్య, వయస్సు: సుమారు 42 సంవత్సరాలు, Occ: వ్యాపారం

ఇద్దరి R/o.H.No.MIG-II-182, హౌసింగ్ బోర్డు కాలనీ, మిర్యాలగూడ పట్టణం, నల్ల గొండ జిల్లా గార్లకు

సదరు వాది రూ.3,80,750-00 లను రాబట్టుట కొరకై మీ పై సదరు దావాను పై కోర్టులో దాఖలు చేసినారు. సదరు కేసులో మీకు సమన్లు రిజిస్టర్ పోస్ట్, కోర్టు ద్వారా చాలా సార్లు పంపినను తామీలు కాక వాపసు వచ్చినవి. సదరు కేసు వాయిదా తేది: 03.05.2024న కలదు. ఆ తేదిన ఉదయం గం.10.30 నిమిషాలకు లగాయతు పై కోర్టులో మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై జవాబు దాఖలు చేసుకోవలయును. లేనిచో సదరు కేసును మీ పరోక్షములో విచారించెదరు.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
గౌరు వెంకటేశ్వర్లు
ఐ.మంజునాథ్, వి.వినోద్,
న్యాయవాదులు, మెయిన్ బజార్,
మిర్యాలగూడ.
సెల్:94440421303.

తేది:01.05.2024.

NOTICE
IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE CUM SPL.SESSIONS JUDGE FOR SC/ST TRAIL CASES AT NALGONDA
E.P.NO: 15 OF 2024

Between:-
Sama Venkat Reddy and another ...Decree holder/plaintiffs.
And
Vadlakonda Nagaraju and another ...Judgment-Debtors/Defendants.

NOTICE TO JUDGMENT DEBTOR No.1

To,
Vadlakonda Nagaraju S/o Anjaiah, Age: 42 years, Occ: Agriculture, R/o Chintapally Village and Mandal of Nalgonda District.

Take notice that in the above case Decree holder/plaintiffs had filed E.P., for to direct the J.D.Rs to execute the Regd. Sale deed in respect of the E.P. schedule property. The matter stands posted on 6-6-2024 for your appearance before the above Hon'ble court. Hence you are hereby directed to appear in before the Hon'ble II Addl. District Judge Court, at Nalgonda, on 6-06-2024 at 10:30 A.M, personally or by advocate, failing which the matter will be decided as per law.

// By the order of the Court //
G.N.S.PRASAD B.Sc.,LLB.
ADVOCATE,NALGONDA.
Cell: 9010043058.

Nalgonda,
Dt:01-05-2024.

పోరాటం ద్వారానే హక్కులు

- నన్నూరి వెంకటరమణ రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని, దేశంలోప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదాం అని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ పిలుపునిచ్చారు.తిప్పర్తి మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా మేడే



నల్లగొండ కలెక్టరేట్

కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెం బిక్షం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి, గణేష్ మాట్లాడుతూ అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దుయ్యే వరకు పోరాడి వేలది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే డే దినోత్సవం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆకిటి లింగయ్య, మంత్రాల మంగమ్మ, పోకల శశిధర్, జంజరాల ఉమా, సైదులు, గోవర్ధన్ రెడ్డి, అశోక్ రెడ్డి, శివప్రసాద్, సిఐటియు నాయకులు కొత్తపెల్లి రవి, జక్కల నాగయ్య జానయ్య, మల్లేష్, కంచర్ల జానయ్య, పాలడు చంద్రయ్య, పాల్గొని యాదమ్మ, టీ. పార్వతమ్మ సరాల ఎంకన్న, పరమేష్, ముర్సు బిక్షం, వంగూరి సైదులు, ప్రసాద్, మల్లయ్య, వెంకన్న, మునెమ్మ, రమణ, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : మతతత్వ బిజెపిని ప్రజలు, కార్మికులు వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను దేవరకొండ మండల



దేవరకొండ

కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని వివిధ రంగాలకు సంబంధించిన యూనిట్స్ దిమ్మల వద్ద సీఐటీయూ జెండాలను తోరణాలతో అలంకరించి, పట్టణ వీధులలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి జెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య,నల్ల శ్రీను ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్,హమాలీ సంఘం, మిల్లు డ్రైవర్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం , మున్సిపల్ ,గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో ఐ ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు మురళీకృష్ణ ,గుత్తా జితేందర్ రెడ్డి గుత్తా అమిత్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ ,పిఎసిఎస్ చైర్మన్ లు జాలె నరసింహారెడ్డి ,డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్ ,చందంపేట జడ్పిటిసి నేనా వత్ బుజ్జి లచ్చిరాం , బిక్కు నాయక్ ,పాప నాయక్, సైదాచారి ,సారమ్మ యాదగిరి ,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. సిపిఐ ,ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణములో పల్ల పర్వత రెడ్డి భవనం,



వేములపల్లి

పడమటి పల్లి గ్రామంలో పల్లా కిష్టారెడ్డి భవనం ,తూర్పు పల్లి, తెలుగు పల్లి ,ఎల్లారెడ్డి బావి ,ఏఐటీయూసీ హమాలి, సివిల్ సప్లై ,ఆర్టీసీ, ఫర్టిలైజర్స్ ,హాస్పిటల్ లలో ఘనంగా కార్మిక జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, ఉప్పునుంతల వెంకటయ్య , సుదర్శన్ రెడ్డి ,నూనె రామస్వామి, వెంకట్ రాములు, రంగారెడ్డి, వెంకటేశ్వరరావు ,కిన్నెర యాదయ్య ,పగిళ్ల బుచ్చయ్య ,నాగేష్ ,మైనద్దీన్ ,నీల వెంకటయ్య, శ్రీను ,జ్యోతి బస్, మాధవరెడ్డి ,భూపాల్ రెడ్డి, వెంకటయ్య ,గోవర్ధన్ ,భారీములు ,జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటో కార్మికులు రిక్షా కార్మికులు వివిధ కార్మిక సంఘాల యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని జెడాలను ఆవిష్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, కౌన్సిలర్ గాజుల సుకన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో

సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే



నకిరేకల్

జెండాలను ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వంటేపాక వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం అధ్యక్షులు తాడ్వాయి రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, అమాలి సంఘం నాయకులు సూరారపు వీరయ్య, మల్సూరు, రామచంద్రయ్య, తీగల నాగయ్య, సిపిఎం నాయకులు ఒంటెపాక కృష్ణ, సకుంట్ల నరసింహ, ఏర్పుల రాజేశ్వర్, మర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి :మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారము కార్మికుల దినోత్సవం మే డేను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడారు. ఎంతోమంది కార్మిక వీరులు ప్రాణ త్యాగం చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వంగూరి వెంకన్న పేరిక మల్లయ్య భావన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుఆలకుంట సైదులు హమాలీ సంఘంసంఘం గ్రామ కార్యదర్శి ఏర్పుల వెంకన్న అంతటి సైదులు అంతటి నాగయ్య అంతటి కృష్ణ పాల్గొన్నారు.

చింతపల్లి : మండలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఉడుకుంట్ల రాములు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాల నిర్వహించారు.అన్ని గ్రామ పంచాయతీల ముందు గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఆటపాట విన్యాసాలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.సర్దార్, రాజు రవి ఎల్లయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మే డే సందర్భంగా మండలంలోని గ్రామాల్లో కార్మికుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్వాయి రాంరెడ్డి , వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పుట్ట సంపత్, డివైఎఫ్ఐ మండల నాయకులు వడ్డగాని సైదులు, నాయకులు గుర్ర%శీ% వెంకటరెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మళ్ళికంటి సతీష్ , మల్లికంటి నరేష్ ,జానీ పాషా, వెంకటేశం, లతీఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు జాటంగి సైదులుమాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ హనుమంతు కోటి రాంబాబు అది శ్రీను పార్వతి కుమారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృత్తి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మి



కట్టంగూర్

నారాయణ లు జెండాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఆర్ టి డబ్ల్యూ యు జిల్లా అధ్యక్షులు పెంజర్ల సైదులు, జీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న అంజయ్య,మండల కన్వీనర్ పొడిచేటి సులోచన,కో కన్వీనర్ కట్టబిక్కయ్య, గుడుగుంట్ల రామక్రిష్ణ జాల రమేష్, పందుల లింగయ్య, యర్కల శ్రీను, అక్బర్ సలీమ్, కత్తుల రామలింగయ్య,ఆటో యూనియన్ మేడి శ్రీను,ముస్కు రవీందర్, కోర్వి దుర్గయ్య ఆశా, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలో సిఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, జిల్లా నాయకులు ఓడపల్లి యాదగిరి ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ రంగాల కార్మికులతో కలిసి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిజిలి లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల శ్రీను, హమాలీ సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మేడే సందర్భంగా బుధవారం పట్టణ పరిసర ప్రాంతాలలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఊరు వాడ పల్లె పట్టణం మన తేడా లేకుండా కార్మికులు పనిచేసే ప్రతిచోట



మిర్యాలగూడ

కార్మికుల జెండాను ఎగరవేశారు, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీఆర్ఎస్‌కేవీ, టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. రైల్వే హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే గోదాముల వద్ద, బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెయిన్ బజార్లో, భవాని బిల్డింగ్ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అడ్డవద్ద, ఆయా హమాలి కార్మికుల సంఘం కార్యాలయలు, ఆయా కార్మికుల సంఘాల కార్యాలయాల వద్ద సిఐటియు రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సిఐటియూ జెండాను ఎగరవేశారు. మండలంలోని యాద్గారి పల్లి గ్రామంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఎగరా వేశారు. రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూజెండాను ఆ సంఘం జిల్లా నాయకుడు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయా గోదాముల వద్ద ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి సీఐటీయూ జెండాను ఎగరవేశారు. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జెండాలను ఎగురవేసి నినాదాలు చేశారు. బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు గాయపడిన కార్మికుని కుటుంబానికి బియ్యం నిత్యావసర వస్తువులను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజలకోసం పాటుపడే జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -వలిగొండ రూరల్



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజున గోల్నే పల్లి గ్రామంలో సిపిఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిగతా పార్టీల నాయకులు ఇప్పటి వరకు ప్రజలకోసం ఎన్ని పోరాటాలు నడిపారో చెప్పాలన్నారు,ఎన్నికలప్పుడు వచ్చి వేల కోట్ల రూపాయల కుమ్మరించి పదవులను కొనుగోలు చేసే అవకాశవాద స్వార్థపర శక్తులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజలను కొనుగోలు చేయాలని దుర్మార్గపు ఆలోచనతో రాజకీయాలు నడపడం రాజ్యాంగ వ్యతిరేకమని కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల కోసం పని చేస్తారని అలాంటి కమ్యూనిస్టులకు తప్పనిసరిగా ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేస్తున్న సిపిఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్కురి రామచందర్, మండల నాయకులు వేముల నాగరాజు, నాయకులు గంగాపురం వెంకటేశం,వేముల జ్యోతి బస్,కల్కురి లక్ష్మమ్మ, నర్సింహ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ- తుంగతుర్తి



బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం తుంగతుర్తి మండలం కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను,నాయకులను,కార్యకర్తలను కాపాడే బాధ్యత నాదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పనిచేయాలన్నారు.పార్టీ బలోపేతానికి అందరు సమిష్టిగా పనిచేయాలన్నారు. హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని,అందుకని బీ.ఆర్.ఎస్ పార్టీ ని కోరుకుంటున్నారని అన్నారు. మే 3వ తారీఖు ఉదయం 12 గంటలకు పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కి మద్దతుగా జరిగే బైక్ ర్యాలిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యుగంధర్ రావు,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్ రెడ్డి,తుంగతుర్తి వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం,సీనియర్ నాయకులు గుండ గాని దుర్గయ్య, గోపగాని శ్రీను, తునికి సాయిలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

గుంత తీశారు ..వదిలేసారు

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని కుర్రారం గ్రామంలో ప్రధాన రోడ్డుపై గుంత తీసి వదిలేశారు. గత వారం రోజుల క్రితం మంచినీటి పైప్లైన్ కోసం గుంత తీసి వదిలేశారు. ప్రధాన రోడ్డుపై గుంత తీసి వదిలేయడంతో వాహనదారులు ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇన్ని రోజులుగా గ్రామ సమస్యలు పట్టించుకోకుండా గుంత తీసి ప్రజల జీవితాలను గాలికి వదిలేసిన గ్రామ అధికారులపై బాధ్యులపై ఉన్నతాధికారులు స్పందించిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

బంగారు మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రంలో శనివారం బంగారు మైసమ్మ వద్ద పూజలు చేసి కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపు కొరకు ప్రత్యేక పూజలు చేశారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కరపాత్రాల పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవ రాంజీ నాయక్, మండల ఎస్టీ సెల్ నాయకుడు అధ్యక్షుడు భూక్య మన్య నాయక్, నాయకులు నమిలే కేదార్ గౌడ్, నరిశెట్టి కనకయ్య, టౌన్ అధ్యక్షుడు ఐరేని నవీన్ కుమార్, రాంగళ్ళ శీను, పెద్దోళ్ల ప్రభాకర్, సోమరం కిష్టయ్య,సగ్గు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు

నవతెలంగాణ-రాజాపేట

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కరాటే బాలు (నీరటి బాల నరసయ్య) తన అనుచరులతో మరియు మరికొందరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో రాజపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక వరద మూడోసారి కూడా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి నాగీర్తి రాజిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, మండల జనరల్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, రఘునాథ్ పూర్ మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, రేణికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కోరే వీరయ్య, కోరి మల్లయ్య, నాగపురి సదానందం, బూరుగు బుచ్చిరెడ్డి, బొద్దుల స్వామి, రామ్గల్లా బాలరాజు, కిష్టయ్య ,నాయకులు పాల్గొన్నారు.

'పాలన చేతగాని కాంగ్రెస్‌తో ప్రజలు ఆగం'

నవతెలంగాణ-రాజపేట

పాలన చేతకాని కాంగ్రెస్ దద్దమ్మలకు ఓటేసి ప్రజలు ఆగమయ్యారని మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్ అన్నారు. మంగళవారం ఆయన రాజపేట మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పెద్ద నాయకులే కెసిఆర్ పాలనే నయముండేదని బాహాటంగా చెప్పడం కెసిఆర్ జనరంజక పాలనకు నిదర్శనం అన్నారు. భువనగిరి ఖిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు కెసిఆర్ రోడ్ షో తో బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు.

ప్రైవేట్ టీచర్ ఆశ్రిత కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

ప్రైవేట్ టీచర్ బోడ ఆశ్రిత ఎండాకాలంలో పాఠశాలకు పోయోచ్చి వడదెబ్బకు గురై మరణించినందున అమె కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (TPTLF) రాష్ట్ర కార్యదర్శి ఏ. విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రైవేట్ టీచర్ బోడ ఆశ్రిత కుటుంబాన్ని వారి గ్రామంలో ఇంటివద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న ఈ స్థితిలో మధ్యాహ్నం వరకు కూడా క్లాసులు నడపటం వల్ల టీచర్స్ ఎండలోనే ఇంటికి బయలు దేరుతున్నారన్నారు. అందువల్ల వడదెబ్బ కొట్టి ప్రాణాలు కోల్పోతున్నారు. అడ్లూరు గ్రామానికి చెందిన బోడ ఆశ్రిత నకిరేకల్ లోని ఆదర్శ విద్యా మందిర్ పాఠశాలలో ప్రైమరీ టీచర్ గా పనిచేస్తుంది. ఈ నెల 25వన స్కూల్ పోయి మధ్యాహ్నం ఎండలో ఇంటికి వెళ్ళి వడదెబ్బ కొట్టి చనిపోయిందన్నారు. ఆమె చనిపోవడానికి బాధ్యత ప్రభుత్వానిదే. ఈ కార్యక్రమంలో నల్గొండ TPTLFనాయకులు ప్రభాత్, నాయకులు అంజి, రవి, శ్రీను పాల్గొన్నారు.

'పేదల బతుకుల్లో వెలుగులు నింపింది బీఆర్ఎస్'

నవతెలంగాణ-పెన్ పహాడ్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల బతుకుల్లో వెలుగులు నింపిందని ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగందర్ అన్నారు. మండలంలోని చీదెళ్ళ, చెట్లముకుందాపురం, తంగేళ్లగుడెం గ్రామాల్లో ఎంపీ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇస్లావత్ రామచంద్రనాయక్, ఎంపీపీ నెమ్మది బిక్షంతో కలిసి బుధవారం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్క కార్యకర్త కృష్ణారెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు పరెడ్డి సీతారాంరెడ్డి, బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, శ్రీనివాసరెడ్డి, పార్టీ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు, కుక్కడపు నరేష్, మామిడి వెంకటయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, సతీష్, కొండ జానకిరాములు, తూముల ఇంద్రసేనారావు, బొల్లం నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పొదిల నాగార్జున, మురళి, నాగయ్య పాల్గొన్నారు.

ఎగిరేది గులాబీ జెండానే...

- నల్లగొండ, భువనగిరి లోబీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం
- కాంగ్రెస్ , బిజేపీ వైఫల్యాలను ప్రజలు ఎండగడుతున్న వైనమే దీనికి నిదర్శనం
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వేంల



ఉమ్మడి నల్లగొండ లోని నల్లగొండ, భువనగిరి రెండు లోక్ సభ స్థానాల్లో ఎగిరేది గులాబి జెండా నే అని మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పాచ్యా నాయక్ తండా లో నల్లగొండ లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కి మద్దతుగా పార్టీ శ్రేణుల తో కలిసి గడప గడప కు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రచారంలో బిఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందనినల్లగొండ,భువనగిరి లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. ప్రచారానికి వెళ్లిన తమ నాయకులను కలుస్తున్న సబ్బండ వర్గాలు కాంగ్రెస్ , బిజేపీ వైఫల్యాలను ఎండగడుతున్న వైనమే దీనికి నిదర్శనం అన్నారు.కెసిఆర్ ని వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయి కల్యాణ లక్ష్మీ పథకం ద్వారా లక్ష రూపాయల కు తోడు తులం బంగారం, రైతు రుణ మాఫీ, వంటి మోసపూరిత వాగ్దానాలకు మోసపోయామని ప్రజలు వాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు.ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్ బిజెపి నాటకాలు ఆడుతున్నాయని,కాంగ్రెస్ బిజెపి నాటకాలను తెలంగాణ ప్రజలు పసిగట్టారని అన్నారు.మరోసారి కాంగ్రెస్ ను నమ్మితే మరిన్ని కష్టాలు కొని తెచ్చుకున్నట్లే అనే భావనలో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ సంజీవ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, రావి చెట్టు సత్యం, గోవిందరెడ్డి, భూక్య నాగు నాయక్, అనిల్ నాయక్, బాలాజీ నాయక్, రత్నావత్ నాగరాజు, దస్తగిరి,రాజేష్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ హెూం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హెూం ఓటింగ్ నిర్వహణ బృందాలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావు లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సూచనల మేరకు 85 సంవత్సరాల వయసు పై బడిన వారికి జిల్లాలో అన్ని సెగ్మెంట్లలో హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 692 మంది దరఖాస్తులు చేసుకున్నారని, 27 రూట్లు ఏర్పాటు చేశామని అలాగే రూట్లవారిగా 29 బృందాలు ఈ నెల తేదీ. 3.5.2024, 4.5.2024 న హెూం ఓటింగ్ చేపడతారని తెలిపారు. అట్టి ఓటింగ్ లో వివిధ కారణాలతో పాల్గొనక పోతే తదుపరి రెండో సారి తేదీ. 8.5.2024న చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నియమించిన బృందాలకు వాహన సదుపాయం కల్పించడం జరుగుతుందని అలాగే హెూం ఓటింగ్ సమయంలో సమన్వయం, నిబద్ధతతో బృందాలు వ్యవహరించాలని సూచించారు. మే మాసం లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్నందున బృందాలకు గొడుగులు సమకూర్చానున్నట్లు తెలిపారు. ఆ ప్రాంత ప్రజాప్రతినిధులకు హెూం ఒటింగ్ వివరాలు తెలపాలని కలేక్టర్ సూచించారు. సెక్టార్ అధికారులు విధులు నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా గత అసెంబ్లీ ఎన్నికలలో నియమించిన బృందాలు, ఉద్యోగులు అలాగే అధికారులు సమిష్టి కృషితో పనిచేయడం వలన జిల్లాకు అవార్డు రావడం జరిగిందని అలాగే పది పరీక్షల ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా 6వ స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.అనంతరం అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావు మాట్లాడుతూ హెూం ఓటింగ్ కి పోలీస్ ఎస్కార్డ్ ఏర్పాటు చేస్తామని అలాగే అన్ని సెగ్మెంట్లలో పటిష్ట బందోబస్తు కల్పించనున్నాని తెలిపారు.ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఎఫ్.డి.ఓ రూపెందర్ సింగ్, డి.ఏ.ఓ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, మాస్టర్ ట్రైనర్లు వి. రమేష్, పి. వెంకటేశ్వర్లు, సి.హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్య కాల్చితే భూసారం తగ్గుతుంది

ఎఓ అనిల్ కుమార్

నవతెలంగాణ-మునగాల

వరి కొయ్యలను కాల్చితే పంట భూ ముల్లో వున్న భూసారం తగ్గి పోతుంద ని మండల వ్యవసాయ అధికారి బాణో త్ అని ల్ కుమార్ తెలిపారు.బుధవా రం కొక్కిరేణి గ్రామంలో వరికొయ్యలను కాల్చితే రైతులకు కలిగే నష్టాల గురిం చి అవగాహన కల్పించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొ య్యకు నిప్పంటించడంతో అనేక అన ర్థాలకు దారి తీస్తుందని చెప్పారు.వరి కొయ్యలకు నిప్పుపెట్టడం వలన ఆ మంటలు గాలి ద్వారా అంతటకి వ్యాప్తి చెంది గ్రామాల్లో హరితహారం మొక్కలు పండ్ల తోటలు వ్యవసాయ మోటార్లు పైపు లైన్లు తగలబడుతున్నాయని తె లిపారు. దీంతో మొక్కలకు అందాల్సిన పోష కాలు అంద కుండా పోతాయన్నారు. దుక్కి దున్నే సమయంలో సూపర్ పా స్పేట్ చల్లితే మురిగిపోతుందని లేదా ఢీకంపోజర్ వాడితే సరిపోతుందన్నారు. ఇంకా నేలమర్రి గ్రామంలో ఎంపిడి ఓ రమేష్ దీన్ దయాల్ రైతులకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ముస్తఫా పంచాయతీ కార్యదర్శి కృష్ణ,ఎఇఓ భవాని పాల్గొన్నారు.

'ఎండలకు ప్రజలు బయటకు రావద్దు '

నవతెలంగాణ-మునగాల

భగ్గు మంటున్న ఎండలకు ప్రజలు ఏ మాత్రం బయటకు రావద్దని వలిగొండ తహశీల్దారు ఆంజనేయులు ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాహశీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎండల తీవ్రతపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ఏట్టి పరిస్థితిలో బయటకు రావద్దని హెచ్చరించారు. మెడికల్ సిబ్బంది ఆశ కార్యకర్తలు మరియు అంగ న్వాడీ టీచర్లు ప్రజలకు ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విరివిరిగా ప్రచారం చేయాలని సూచించారు. ఎన్ఆర్ఇజిఎస్ కూలీ ప నులకు వెళ్ళే కూలీలుఉదయం 6గంట లకు పనులు ప్రారంభించి 11గంటల లోపు కచ్చితంగా ముగించాలని తెలి పారు.వరి పంటలు కోసిన తర్వాత అట్టి వరి కొయ్యలకు మంటలు పెట్టే సం దర్భంలో హరితహారం చెట్లు కూడా కాలి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వరి కొయ్యలు ఎవరైనా కాల్చే చర్యలకు పాల్పడితే చట్టరీత్యా బాధ్యు లవుతారని వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.అన్ని శాఖల అ ధికారులు ప్రజలకు అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ సమావేశం లోఎఓ బాణోత్ అనిల్ కుమార్,ఆర్. రాధారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మీ బిడ్డగా వస్తున్న ఒకసారి ఆశీర్వదించండి

● చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-రాజాపేట

ప్రజా గొంతుకై వస్తున్న పార్లమెంట్లో మీ సమస్యలను ప్రస్తావిస్తా ఒక్కసారి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజపేట గాంధీ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో ఆయన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పదేళ్ల క్రితం బీఆర్ఎస్‌లో కేసీఆర్ చేర్చుకున్నప్పుడే శబదం చేశానని కేసీఆర్ అహంకారంను అణిచివేసేందుకు ఉద్యమించానన్నారు. హరీష్ రావుకు రోజులు దగ్గర పడ్డాయని, కెసిఆర్,కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయమన్నారు. భువనగిరి ఎంపీ నియోజకవర్గంలో 46 మండలాలు ఉన్నాయని రాజపేట లో భారీ మెజారిటీ ఇస్తే ముఖ్యమంత్రి దగ్గర కూర్చుని 100 కోట్లు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి తెస్తానని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 150 రోజుల్లో 120 కోట్ల నిధులు తీసుకోవచ్చానని అన్నారు. గంధ మల్ల 1.5 టీఎంసీలతో మినీ ట్యాంక్ బాండ్ గా గంధ మల్ల ఊరు పోకుండా, భూములు కోల్పోకుండా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జనగాం ఉపేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నీలం పద్మ, మహేందర్ గౌడ్,పెంటయ్య నరేష్, కేదార్ గౌడ్, రంజి నాయక్, బక్కయ్య, బొద్దుల నగేష్ సురేందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రాజాపేట

మండలం నమిల గ్రామంలో గవ్వల భాను (24) అనే వ్యక్తి మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణాల వలన చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. హైదరాబాదులో ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు . ఆదివారం దమ్మాయిగూడ లోని బంధువుల ఇంటి వద్ద పండుగ కు పోయి మంగళవారం తిరిగి గ్రామానికి వచ్చి,వ్యవసాయ భావి వద్ద మామిడి చెట్టుకు ఆయన ఉరేసుకున్నారు కారణాలు తెలియరాలేదు. బాలయ్య జయమ్మల కుమారుడు అయిన భానుకు వివాహం కాలేదు. స్థానిక ఎస్సై సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాడి రైతు కుటుంబానికి మదర్ డెయిరీ సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలో పాడి రైతు మామిడి పెంటయ్య మరణించగా కుటుంబానికి నార్మల్ మదర్ డైరీ ద్వారా ఆర్థిక సహాయం 5000 రూపాయలు రాజపేట సొసైటీ ద్వారా చైర్మన్ గాండ్ల నర్సింగరావు అందజేసారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మేక రవి,మేక మల్లేశం,చీగుళ్ల సిద్దులు,సందెల భాస్కర్,పూస రాజు, దార్ల రాజు, అభయ్, బిక్ష పతి తదితరులున్నారు.

రేణిగుంటలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రేణికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడానికి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డుల మౌనిక నగేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కోరే వీరయ్య, నాగపురి భాస్కర్, పోసుగొండ రాములు, కోరే మల్లయ్య, రావుల హరిబాబు, బూరుగు బుచ్చిరెడ్డి, బొడ్డుల స్వామి, నాగపూర్ సదానందం, బొడ్డుల బాల నర్సయ్య, స్వామి, గుర్రం నరసయ్య రేణికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోచంపల్లి అర్బన్ బ్యాంకు మరో ఐదు శాఖలకు అనుమతి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు మరో నూతన 5 బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతులు లభించాయని బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం సిఇఒ సీత శ్రీనివాస్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బ్యాంకులను త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు నూతనంగా ఏర్పాటు కొండమల్లేపల్లి ఇబ్రహీంపట్నం ఆమనగల్ కల్వకుర్తి తుర్కయాంజాల్ పట్టణాల్లో త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు 2023 24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు 325 కోట్ల యాపారం సాధించిందని 2.57 కోట్ల నికర లాభం ఆర్జించినట్లు తెలిపారు కో-ఆపరేట్ అర్బన్ బ్యాంకు పోచంపల్లిలో ప్రారంభమైన బ్యాంకు అంచలంచలుగా ఎదుగుతూ 9 శాఖలతో సేవలు అందిస్తూ మరో ఐదు శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా 14 బ్యాంకులు విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు గతంలో సేవా రంగంలో వివిధ అవార్డులను బ్యాంకుకు లభించాయి ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్ డైరెక్టర్లు సీత దామోదర్ భోగ విజయ్ కుమార్ లక్ష్మీనారాయణ ఎల్ల స్వామి కడివేలు కవిత పిల్లల మరి అర్జున రాపోలు వేణు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ ధర్మ యుద్ధం పోస్టర్ విడుదల

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున ఆధ్వర్యంలో ధర్మ సమాజ ధర్మ యుద్ధం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిప్పలపల్లి నాగార్జున మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు దున్నపోతుల విజయరామరాజు పేరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు పురపాలక సంఘం సాయి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని కార్యకర్తల సమక్షంలో బుధవారం ఎన్నుకున్నారు.గ్రామశాఖ అధ్యక్షులుగా నల్లమాస రమేష్, ఉపాధ్యక్షులుగా గ్యార సురేష్, సెక్రటరీగా గజ్జెల శేఖర్, కోశాధికారిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు మల్లేష్ , సలహాదారులుగా గ్యార సంపత్ ,ముద్దేపాక నర్సయ్య ,సి ఎచ్ శ్రీను ,దంతూరి వెంకటేష్, ఆలేటి వెంకటేష్ , బొడ్డు శివ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చదనానికి రక్షణ కరువు?

- హరితహారం పై నిర్లక్ష్యం నీడ
- రోడ్లకు ఇరువైపులా కాలిపోతున్న చెట్లు
- పట్టించుకోని గ్రామపంచాయతీఅధికారులు సిబ్బంది
- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న కాలిపోతున్న చెట్ల వీడియోలు..

నవతెలంగాణ -చివ్వేంల

అధికారుల నిర్లక్ష్యంతో హరితహారం అభాసు పాలవుతుంది. ప్రతి ఏటా లక్ష్యం మేర హరితహారం మొక్కలు నాటుతున్నా వాటి సంరక్షణ మాత్రం గాలి కొదిలేస్తున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లకు ఇరువైపులా వేల సంఖ్యలలో మొక్కలు నాటుతున్నారు. కానీ వాటి సంరక్షణ బాధ్యతలు మాత్రం పట్టించుకోవడం లేదు. రోడ్డుకు ఇరువైపులా గడ్డి ఏపుగా పెరగడం, వేసవిలో గడ్డి ఎండిపోవడం .. గుర్తుతెలియని వ్యక్తులు గడ్డికి నిప్పు పెట్టడంతో హరితహారం మొక్కలు, చెట్లు కూడా కాలి బూడిదవుతున్నాయి. కానీ అధికారులు చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది..

అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో రోడ్డు ఇరువైపుల మొక్కలు నాటడం తరువాత పట్టించుకోకపోవడం అధికారులకు పరిపాటిగా మారింది. మొక్కల చుట్టూ పెరిగిన గడ్డికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెడుతున్నారు. ఈ కారణంగా హరితహారం చెట్లు కాలిపోతున్నాయి.బుధవారం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలం, బీమ్లా తండా గ్రామపంచాయతీ కి వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కలు కాలిపోతున్న దృశ్యం కనిపించాయి. అదేవిధంగా మండలంలోని చాలా గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. ఇలా ప్రతి ఏటా జరుగుతున్నఅధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు గాని పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మరికొన్ని గ్రామాలలో చెట్లకు నీళ్లు పెట్టకపోవడంతో చెట్లు ఎండ వేడికి ఎండిపోతున్నాయి. . హరితహారం చెట్ల సంరక్షణ బాధ్యతను పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేయడం పట్ల పలువురు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు.

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.

మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా వేల మొక్కలు నాటుతున్నా. ఎన్ని మొక్కలు బతికాయి అని అధికారులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు . కొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోతుంటే, కాలిపోతుంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని, ప్రభుత్వానికి ప్రజలు పన్నుల రూపంలో సొమ్ము చెల్లించేచే, ప్రభుత్వ అధికారులు జీతాలు తీసుకుంటున్న, ఆయా శాఖల అధికారులు తమ విధులను ఎందుకు సక్రమంగా నిర్వహించరని ప్రశ్నిస్తున్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన, ఉపాధి హామీ సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని యిలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా జిల్లా అధికారులు స్పందించి హరితహారం మొక్కలు ఎండిపోకుండా , కాలిపోకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..

స్పందించిన పంచాయతీ కార్యదర్శి..

బీమ్లా తండా గ్రామపంచాయతీ కి వెళ్లే ఆర్ అండ్ బి రహదారి కి ఇరువైపుల ఉన్న చెట్లు కాలిపోతున్నాయని సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియో లు చక్కర్లు కొట్టడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ సిబ్బందితో కలిసి మంటలను ఆరివేశారు.

భారతదేశంలో లౌకికప్రజాస్వామ్యానికి బిజేపీ ప్రమాదకరం

తెలంగాణ జనసమితి రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్

నవతెలంగాణ-సూర్యాపేట

భారతదేశంలో లౌకికప్రజాస్వామ్యానికి బిజెపి ప్రమాదకరమని తెలంగాణ జనసమితి రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ జనసమితి నియోజక వర్గ సమన్వయ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ప్రధాని మోడీ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చాడని అందరికీ అవకాశాలు కల్పిస్తానని, పాలనలో అందరికీ భాగస్వామ్యం ఉంటుందని చెప్పి గద్దెనెక్కి నేడు ప్రజల మధ్య వైరుధ్యాన్ని పెంచాడే తప్ప తాను చేసిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, కొత్త కార్మిక చట్టాలను తెచ్చి యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కులను తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. ఈ నిర్ణయాల వలన దేశంలో అసమానతలు పెరిగాయన్నారు. మరో వైపు తెలంగాణలోనూ ఇదే విధానాన్ని అవలంబిస్తూ తెలంగాణ చరిత్రను వక్రీకరించి నిరంకుశంగా అధికారం చెలాయించిన కెసిఆర్ కూడా రాజ్యాంగాన్ని మార్చాల్సిందే అంటూ కారు కూతలు కూశాడని విమర్శించారు. బీ.ఆర్.ఎస్, బి.జే.పి లు ఒకే భావజాలంతో పనిచేస్తున్నాయన్నారు. ఒకదానికొకటి అంతర్గతంగా సహకరించుకుంటూ బహిరంగంగా మాత్రం కొట్లాటను నటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో కిరణ్,కృష్ణారెడ్డి, నచ్చలకురి గోపి సుమన్ నాయక్, మధుసూదన్ రెడ్డి, జాతోత్ శ్రీను,సుధీర్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మండల టాపర్‌కు సత్కారం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొంగరి రాకేష్ పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలవడంతో గురువారం రాకేష్‌ను వారి తల్లిదండ్రులను చేనేత శాలువాతో పద్మశాలి సంఘం నాయకులు అభినందించారు. రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్, చిన్న గౌరాయపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శులు గంజి పాండురంగం, నల్ల పాండు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ పద్మశాలి సంఘం కుల బాంధవులు వంగ వాసుదేవ్ భోగ శ్రీనివాస్ పెండం పాండురంగం వల్లకాటి బాబురావు భోగ గిరీష్ రచ్చ రమేష్ నల్ల శంకర్ బల్ల శివశంకర్ గోలి భాను కిరణ్ తదితరులు రాకేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రఘునాథపురం ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉండగా ఈసారి కూడా ఉత్తమ ఫలితాలతో విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు విద్యాబోధన అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయుల బృందం కి పేరుపేరునా అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమం లో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు జిల్లా ప్రజలకు కొన్ని జాగ్రత్త లు తీసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఆరుబయట పని చేసే వారు సూర్యరశ్మి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.తరుచుగా నీరు త్రాగుతుండాలి. బయటకి వెళ్ళటప్పుడు నీరు వెంట తీసుకెళ్లాలి.వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ గా ఉంటది కాబట్టినిమ్మరసం, కొబ్బరి నీళ్లు ఎక్కువ తీసుకోవాలి అని అన్నారు. అలాగే బయటకి వెళ్ళేటప్పుడు ఎండ తగలకుండా టోపీ, రూమాలు ధరించాలి.పలుచని మజ్జిగ, గ్లూకోజ్ నీరు, చిటికెడు ఉప్పు, ఒక్క చెంచ చక్కర ను ఒక గ్లాస్ నీటిలో తీసుకొని ఓ ఆర్ ఎస్ ద్రావణం కలుపు కొని త్రాగితే తక్షణం వడ దెబ్బ నుండి ఉపశమనం కల్గుతుంది అని తెలిపారు.

వడ దెబ్బ తగిలిన వారిని చల్లని ప్రదేశం లో గాని నీడలో ఉంచి తడి గుడ్డతో తుడుస్తూ ఉండాలి. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీ లు,చంటి పిల్లలు, వృద్ధులు, అనారోగ్యం ఉన్న వారు వడ దెబ్బకి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.వడ దెబ్బకి గురైన వారు ప్రాథమిక చికిత్స అనంతరం సాధారణ స్థితి కి రాకపోతే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్ళాలి.జిల్లా కలెక్టరేట్ లలో, ముఖ్యమైన ప్రదేశాలలో టీఎస్ డిపి ద్వారా ఏర్పాటు చేసిన ఎల్ఈడి, వాతావరణ బోర్డు లలో సూచించబడిన కలర్ కోడ్ ల ద్వారా జారీ చేయబడు హెచ్చరికలను తీసుకోవల్సిన జాగ్రత్త లను తప్పనిసరిగా పాటించాలి అని అన్నారు.

ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు చేయకూడనివి..ఎండలో బయట తిరుగకూడదు బాగా ముదురుగా ఉండే రంగు దుస్తులు ధరించాలి,అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలకి వెళ్లరాదు ఎండలో ఎక్కువ సేపు పని చేయరాదు.ఒకవేళ పని చేయాల్సి ఉంటే మధ్య మధ్యలో చల్లని ప్రదేశం లో సేద తీరుతు ఉండాలి. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు వేడి చేయటం వలన చెడిపోతాయి. వాటిని భుజించరాదు. ఒకవేళ వాటిని తింటే డయేరియాకి గురి అయ్యే ప్రమాదం ఉంది. ఎండలో పార్క్ చేయబడిన వాహనాలలో చిన్న పిల్లలను, వృద్ధులను, ఆరోగ్యం బాగాలేని వారిని ఉంచకూడదు.తలపై రక్షణ (గొడుగు /టోపీ /రుమాలు)లేకుండా ఎండలో ఎక్కువ సేపు ఉండరాదు,వడ దెబ్బ తగిలిన వారిని వేడి నీటిలో తడిపిన గుడ్డ తో తుడవకూడదు,వడ దెబ్బ తగిలిన వారిని సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.